# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 ఆదివారం24 నవంబర్ 2024

Digital Edition


## రాహుల్ రికార్డు బ్రేక్ చేసిన ప్రియాంక



ప్రజా గొంతుక డెస్క్ గాంధీ కుటుంబం నుంచి మరొకరు పార్లమెంట్ కు ఎంపికయ్యారు. పోటీ చేసిన తొలి ఎన్నికల్లోనే ప్రియాంక గాంధీ భారీ మోజార్టీతో విజయం సాధించారు. వాయనాడ్ లో తన అన్న రాహుల్ సాధించిన మెజార్టీని అధిగమించారు. 4 లక్షల 4 వేల 619 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఇక్కడ బీజేపీ మూడో స్థానానికి పరిమితం అయింది. ఇప్పటికే తల్లి సోనియా, అన్న రాహుల్ పార్లమెంట్ సభ్యులుగా ఉన్నారు. కాగా, ఇప్పుడు ప్రియాంక అదే కుటుంబం నుంచి మూడో వ్యక్తిగా కలిసి పార్లమెంట్ కు వెళ్లనున్నారు. ప్రియాంక గాంధీ పార్లమెంట్ కు ఎంపికయ్యారు. తన అన్న రాజీనామాతో ఖాళీ అయిన వాయనాడ్ స్థానం నుంచి ప్రియాంక విజయం సాధించారు. సమీప ప్రత్యర్థి ఎల్డీఎఫ్ అభ్యర్థి పైన 4 లక్షల 4 వేల 619 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఎల్డీఎఫ్ అభ్యర్థి సత్యన్ రెండో స్థానంలో, బీజేపీ అభ్యర్థి నవ్య హరిదాస్ మూడో స్థానంలో నిలిచారు. అనూహ్యంగా కాంగ్రెస్ పార్టీలో కీలక బాధ్యతలు చేపట్టిన ప్రియాంక ఇప్పుడు పార్లమెంట్ కు ఎన్నిక కావటంతో కొత్త పాత్ర పోషించనున్నారు. 2019 జనవరిలో ప్రియాంక కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. అప్పటి నుంచి పార్టీ గెలుపు కోసం పార్లమెంట్, అనేక రాష్ట్రాల ఎన్నికల్లో ప్రచారానికే పరిమితం అయ్యారు. ఇప్పుడు రాహుల్ రాజీనామాతో ఖాళీ అయిన వాయనాడ్ లో గాంధీ కుటుంబం పట్టు కొనసాగించే ఆలోచనతో పోటీ చేసారు. వాయనాడ్ ప్రజలు సైతం గాంధీ కుటుంబం పై తమ అభిమానం మరో సారి చాటుకున్నారు. ఈ విజయం తో వాయనాడ్ గాంధీ కుటుంబం అడ్డగా మారింది. కొద్ది నెలల క్రితం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ వయనాడ్‌లో నుంచి సీపీఐ నాయకురాలు అన్నీ రాజాపై 3.64 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఇప్పుడు ప్రియాంక ఆ మెజార్టీని అధిగమించి కొత్త రికార్డు నెలకొల్పారు. ఇక, ఇప్పుడు తల్లి సోనియా రాజ్యసభ సభ్యురాలిగా.. సోదరుడు రాహుల్ లోక్ సభలో ప్రతిపక్ష నేతగా ఉన్నారు. ఇప్పుడు ఆ ఇద్దరితో కలసి పార్లమెంట్ కు వెళ్లనున్న ప్రియాంక లోక్ సభలో రాహుల్ కు తోడుగా నిలవనున్నారు.








## పవన్ కళ్యాణ్ వల్లే గెలిచాను..

ప్రజా గొంతుక డెస్క్ పవన్ కళ్యాణ్ మహారాష్ట్రలో ప్రచారం చేస్తే జనాలు మాత్రం తెలుగు రాష్ట్రాల్లో వచ్చినట్టు భారీగా వచ్చారు. పవన్ మహారాష్ట్ర సభల్లో జనం చూసి ఇక్కడి నాయకులు, అభిమానులు కూడా ఆశ్చర్యపోయారు. తాజాగా నేడు పవన్ ప్రచారం చేసిన ప్రాంతాల్లో ఒకటైన షోలాపూర్ లో పవన్ మద్దతు ఇచ్చిన బీజేపీ అభ్యర్థి దేవేంద్ర రాజేష్ కోతే విజయం సాధించాడు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత దేవేంద్ర రాజేష్ కోతే మీడియాతో మాట్లాడుతూ.. నేను పవన్ కళ్యాణ్ గారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. పవన్ జీ మీ వాళ్లే నేను గెలిచాను. మీ ప్రభావం ఇక్కడ చాలా ఉంది. సోలాపూర్ లో మీరు చేసిన ర్యాలీ నాకు చాలా హెల్ప్ అయ్యింది. రెండు గంటలు మీరు చేసిన రోడ్ షోకి భారీగా జనాలు వచ్చి సపోర్ట్ చేసారు. మీ మాటలతో మహారాష్ట్ర సోలాపూర్ ప్రజలను మీరు ప్రభావితం చేశారు అని తెలిపారు. దీంతో ఈ వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. పవన్ ఫ్యాన్స్, జనసైనికులు బీజేపీ ఎమ్మెల్యే దేవేంద్ర రాజేష్ కోతే వ్యాఖ్యలను తెగ వైరల్ చేస్తున్నారు. ఏపీ ఎన్నికల్లో చక్రం తిప్పిన పవన్ ఇప్పుడు మహారాష్ట్ర ఎన్నికల్లో కూడా ఎన్డీఏ విజయానికి కారణమయ్యాడు, దేశవ్యాప్తంగా పవన్ క్రేజ్ మరింత పెరుగుతుందని అంటున్నారు.

## అభివృద్ధికి పట్టం కట్టారు...



ప్రజా గొంతుక డెస్క్ మహారాష్ట్ర ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని ఆ రాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ శిందే అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో 'మహాయుతి' ఘన విజయం నేపథ్యంలో కూటమి నేతలు ఫడణవీస్, అజిత్ పవార్‌తో కలిసి ఆయన ఉమ్మడి ప్రెస్‌మీట్ నిర్వహించారు. సందర్భంగా ముగ్గురు నేతలు మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం ముగ్గురు నేతలూ మీడియాతో మాట్లాడారు. ఇదో చరిత్రాత్మక విజయమంటూ ఓటర్లకు సీఎం ఏక్‌నాథ్ శిందే ధన్యవాదాలు తెలిపారు. తమపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయబోమన్నారు. ఈ సందర్భంగా ఉద్ధవ్ ఠాక్రేపై విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం అంటే ఫేస్‌బుక్ కాదంటూ దుయ్యబట్టారు. కార్యకర్త అనే వారు ప్రజల మధ్య పనిచేయాలని బాలసాహెబ్ ఎప్పుడూ చెప్పేవారన్నారు. ఆయన చెప్పిన సూచనలను తాము తూ.చ. తప్పక పాటిస్తూ వచ్చామన్నారు. మహారాష్ట్ర అభివృద్ధికి మహా వికాస్ అఘాడీ సర్కారు సృష్టించిన అడ్డంకులను తాము తొలగించామని శిందే పేర్కొన్నారు. కోస్టల్ రోడ్డు, అటల్ సేతు, ముంబయి మెట్రో వంటి ప్రాజెక్టులను తిరిగి ప్రారంభించామని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందంటూ తప్పుడు ప్రచారం చేశారని ఆరోపించారు. వారి అసత్యాలు ప్రజలు విశ్వసించలేదని, కాబట్టే ఇవాళ ఈ విజయం తమకు ప్రజలు కట్టబెట్టారని చెప్పారు. అభివృద్ధికి, సంక్షేమానికి సమకూతంగా ముందుకెళ్తామని తెలిపారు. మహాయుతి విజయంలో లడ్కీ బెహన్ పథకం గేమ్ ఛేంజర్‌గా మారిందని అజిత్ పవార్ అన్నారు. ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక కొందరు బ్యాలెట్ ఓటింగ్ ప్రస్తావన తెస్తున్నారంటూ శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్‌ను తప్పుబట్టారు. ఈవీఎంలలో లోపం ఉంటే మరి ఝార?ండ్‌లో ఓడిపోయాం కదా! అని పేర్కొన్నారు. ప్రజలు ప్రధాని మోదీపై ఉంచిన నమ్మకంతో తమ కూటమిని ప్రజలు గెలిపించారని ఫడణవీస్ చెప్పారు.



## వచ్చే సారి కూడా నేనే ముఖ్యమంత్రి

ప్రజా గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. ఉభయ సభలను నిరవధికంగా వాయిదా వేశారు. అయితే, బడ్జెట్‌పై చర్చలో భాగంగా.. అసెంబ్లీ సమావేశాల ఆఖరి రోజు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు..అసెంబ్లీలో సుదీర్ఘ ప్రసంగం చేసిన చంద్రబాబు.. స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా స్వర్ణాంధ్ర -2047 డాక్యుమెంట్‌ను వివరించారు. ఇందులో విజన్ 2027 కూడా ప్రకటించారు. అంటే 2027 నాటికి అమరావతి ఎలా ఉండబోతోంది. పోలవరం నిర్మాణం పరిస్థితి ఏంటనే దానిపై క్లియర్ కట్ ప్రజెంటేషన్ ఇచ్చారు సీఎం చంద్రబాబు.. అంతేకాకుండా.. డిసెంబర్ నుంచి అమరావతి పనులు పరుగులు పెట్టనున్నాయని.. మూడేళ్లలో అమరావతికి కచ్చితమైన రూపురేఖలు ఇస్తామన్నారు. 6, 9, 12, 30నెలల చొప్పున భవనాల నిర్మాణాలకు డెడ్‌లైన్స్ తోపాటు.. మూడేళ్లలో 50వేల కోట్ల ఖర్చుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. పోలవరం కూడా 2027నాటికే పూర్తి, జాతికి అంకితం చేస్తామని.. సభలో విజన్ 2047తోపాటే 2027లక్ష్యాలను సీఎం చంద్రబాబు వివరించారు..వచ్చే ఎన్నికల గురించి, సీఎం ఎవరు ఉంటారన్నదానిపై కూడా క్లారిటీ చ్చారు.. ఐదోసారి కూడా ముఖ్యమంత్రిగా వస్తానంటూ చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. అంటే.. వచ్చే సారి కూడా తానే ముఖ్యమంత్రి అంటూ చెప్పకనే చెప్పారు.. సీఎం చంద్రబాబు.. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు 4.0 వెర్షన్ ఇప్పుడే మొదలైందన్న చంద్రబాబు.. ఐదోసారి కూడా తానే ముఖ్యమంత్రిగా వస్తానంటూ ధీమా వ్యక్తంచేశారు. మంచి చేసే వారిని ప్రజలు మళ్లీ మళ్లీ గెలిపిస్తారన్న చంద్రబాబు.. కొన్ని రాష్ట్రాలలో ఒకే పార్టీ 30 ఏళ్లు పాలించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## కార్తీకమాస నాలుగో శనివారం సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కార్తీక మాసం నాలుగో శనివారం సందర్భంగా పాత చర్ల శ్రీ సీతారామ లక్ష్మణ భక్తాంజనేయ స్వామి వారి సన్నిధిలో దాతల సహాయ సహకారాలతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు గా రెండువేల మంది భక్తులు ఈ మహా అన్నదానానికి వచ్చి విజయవంతం చేశారు. ఈ అన్నదానంలో ప్రత్యేకంగా మహిళలకు తామరాకులలో వడ్డించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు. మచ్చవీర్రాజు. ఆనిగిరి నాగేశ్వరరావు. కోటి రమేష్. చింతూరి వినోద్. సూరి. దల్లి సత్యనారాయణ. గోరంట్ల వెంకన్న. దొడ్డి రమణారావు. బ్రహ్మం. తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యం కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల సందీప్

ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్23) సూర్యాపేట:



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుందని పిల్లల మర్రి కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల సందీప్ గౌడ్ అన్నారు. శనివారం పిల్లల మర్రి లోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట కి కట్టుబడి ప్రజా ప్రభుత్వం లోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, మహిళల కు ఉచిత బస్సు ప్రయాణం ,ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్,సన్న వడ్ల కి అయిదు వందల రూపాయల బోనస్, రైతు రుణ మాఫీ,ఇందిరమ్మ ఇళ్లు సంక్షేమ పథకాలు ఇస్తూ పేదల పక్షాన నిలిచిందని చెప్పారు. అందుకు ప్రజా ప్రభుత్వ లో ప్రజల సంక్షేమానికి ప్రజల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ రాం రెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐ సి సి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణా రెడ్డి, పోతు భాస్కర్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 10వ వార్డు ఇంచార్జీ చింత వెంకన్న, చెరుకుపల్లి సంజీవ ,కోట్ల నవీన్ గౌడ్ ,గంధంసిరి గణేష్ గౌడ్,సలీం గంగాధర్, జానయ్య, ఉల్లెందుల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

## రైతు పండించిన పంట కు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలి ముద్ద బిక్షం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని కామ్రేడ్ డీవీకే భవన్లో శనివారం సి.పి.ఐ.యం.ఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ చర్ల మండల కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి ముద్ద బిక్షం మరో జిల్లా నాయకురాలు కల్పన లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు పండించిన పంటలన్నిటికీ న్యాయమైన కనీస మద్దతు ధరలు నిర్ణయించాలని ప్రభుత్వమే విస్తృతంగా కొనుగోలు చేయాలని రైతుల ఇతర సమస్యలను కూడా పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం ఖరీఫ్ పంటలన్నిటికీ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం సమగ్ర ఖర్చుల ప్రతిపాదికన కనీస మద్దతు ధరలు నిర్ణయించి ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు విస్తృతంగా ఏర్పాటు చేసి అన్ని జిల్లాలలో వేగవంతం చేయాలని వారు అన్నారు. వ్యవసాయ మార్కెట్లలో దళారుల అక్రమ దోపిడీని అరికట్టాలని వారు కోరారు. తేమ పేరుతో పంట ధరలు తగ్గించరాదని అకాల వర్షాలకు తడిసిన పత్తి వరి మిర్చి మొక్కజొన్నలు ప్రభుత్వం ఎంఎస్పి ధరలకే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. పంట ఉత్పత్తులు అకాల వర్షాలకు తడవకుండా తార్పాలెన్ లను ప్రభుత్వమే సరఫరా చేయాలని అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీని చేయాలని రైతు భరోసా ఖరీఫ్ రబీ కలిపి 15 వేల రూపాయలు రైతు ఖాతాలో వెయ్యాలని దొడ్డు సన్న ధాన్యాలతో పాటు అన్ని పంటలకు 500 బోనస్ చెల్లించాలని పసుపు, మిర్చి, చెరుకుకు, ఎంఎస్పీ ధరలు ప్రకటించాలని అన్నారు. 58 సంవత్సరాలు నిండిన రైతుకు నెలకు పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రైతులకు అందుబాటులో వరి విత్తనాలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 23:



మెదక్ జిల్లా. శివంపేట మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి విత్తనాల విక్రయాల కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి శనివారం ప్రారంభించారు. రైతులకు అందుబాటులో ఉన్నాయని,ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సన్న రకం పండించే రైతులకు ప్రభుత్వం బోనస్ ప్రకటించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్లు అంజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి కమలాపూల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల పై మండిపడ్డ పిఎసిఎస్చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 23 :

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ అందజేస్తున్నామని శివంపేట మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి తెలిపారు. శివంపేటలో పత్రికా సమావేశం నిర్వహించారు. ధాన్యం కొనుగోలు చేయడం లేదని తమపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు కూడా చెల్లిస్తున్నామని తెలిపారు.

## మీడియా సమాజానికి అద్దం లాంటిది నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ: నవంబర్:23










మీడియా సమాజానికి అద్దం లాంటిదని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరి చౌరస్తాలో నల్గొండ ప్రెస్ క్లబ్ ను ప్రారంభించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో మంచితో పాటు,కొన్ని లోపాలు ఉంటాయని, వాటిని తమ దృష్టికి తీసుకువస్తే జిల్లా యంత్రాంగం తరఫున తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మీడియా సమాజానికి పారదర్శకంగా, స్ఫూర్తితో పనిచేసి సమాజానికి మంచి చేసేందుకు కృషి చేయాలన్నారు. మీడియా ప్రతినిధులకు సంబంధించిన సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని, జర్నలిస్టుల ఇంటి స్థలాల విషయం తనతో పాటు, రాష్ట్ర రోడ్లు, భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టిలో ఉందని, ఆ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. నల్గొండ జిల్లాకు శాశ్వత ప్రెస్ క్లబ్ భవనం వస్తుందని అన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి యు. వెంకటేశ్వర్లు, నల్గొండ ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు కృష్ణారెడ్డి,ట్రెజరర్ గుండాల యాదగిరి, సీనియర్ పాత్రికేయులు, పలువురు బ్యూరో రిపోర్టర్లు,స్టాఫ్ రిపోర్టర్లు,వీడియో జర్నలిస్టులు,ఫోటో జర్నలిస్టులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ జనరల్ బాడీ సమావేశం ను జయప్రదం చేయండి మండల కన్వీనర్ కణితి రాముడు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:





డిసెంబర్ 5న జరగనున్న బిఆర్ఎస్ పార్టీ మండల జనరల్ బాడీ సమావేశం కు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని బిఆర్ఎస్ మండల కన్వీనర్ కణితి.రాముడు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలోజరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ"అభద్దపు హామీలు,మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమైందని,కనీసం బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలను కూడా ఆమలు చేయక పోగా రైతు బందు ఎగవేసిందని,రుణమాఫీ పావు వంతు కూడా చేయలేదని విమర్శించారు. ప్రజలలో ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత మొదలైందని బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు ప్రజలను చైతన్యం చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపుకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ ఎదుగుదల కోసం దిశానిర్దేశం చేసేందుకై డిసెంబర్ 5 న మండలం లో జరుగనున్న బిఆర్ఎస్ పార్టీ జనరల్ బాడీ సమావేశం కు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కో కన్వీనర్ ఎండి. జానీ పాషా, మాజీ ఎంపీపీ రేసు లక్ష్మి. పిఎసిఎస్ డైరెక్టర్లు బొల్లి. వెంకట్రావు,కాలువ. పూర్ణయ్య,నాయకులు తునికి. కామేష్,కొత్తూరి సీతారామారావు, వాగె. వేంకటేశ్వర రావు,దామెర్ల. శ్రీనివాస రావు,లీగల్ సెల్ కొత్త. మల్లేశ్వర రావు, కణితి లక్ష్మణుడు. రావులపల్లి. పృధ్వీ,నోముల. రామిరెడ్డి. కోర్స. నర్సింహారావు,సోయం నర్సింహారావు. తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో జిల్లా స్థాయికి ఎంపికైన టైం స్కూల్ విద్యార్థులు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:

షేక్ షాకీర్: హాలియా: నవంబర్:23 జన విజ్ఞాన వేదిక నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ లో అనుముల మండల స్థాయిలో టైంస్కూల్ విద్యార్థులు యం జశ్వంత్ 8వ,తరగతి ,బి దీక్షిత్ కుమార్ నం డి సాయిభవజ్ఞ 10వతరగతి,విద్యార్థులు మొదటి స్థానం సాధించి. జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. విద్యార్థులను టైం పాఠశాల డాక్టర్ మందనరేందర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ కత్తి కోటిరెడ్డి, అభినందించారు. ఈ యొక్క కార్యక్రమంలో జే వి వి జిల్లా బాధ్యులు లింగాల సైదులు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## బీసీ కమిషన్ ను కలిసిన ఆరెకటిక సంఘం సభ్యులు

ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ నవంబర్ 23



మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో బీసీ కమిషన్ ని శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఆరెకటిక సంఘం అధ్యక్షుడు ఎన్. ప్రభాకర్ జీ ఆధ్వర్యంలో బీసీ కమిషన్ ను కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఆరెకటిక సంఘం అధ్యక్షులు ఎన్. ప్రభాకర్ జి ఉమ్మడి గండీడ్ మండల అధ్యక్షులు హెచ్. వెంకటేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ మా కులానికి సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యాపరంగా అభివృద్ధి చెందకు మరియు బిసి "డి" గ్రూప్ నుండి బీసీ "ఏ" గ్రూపులో మార్చాలని ఆరెకటికలకు ప్రత్యేక ఫెడరేషన్ ఇవ్వాలని తెలియపరిచారు.

## అంగన్వాడి కేంద్రంలో ఆట పాటలతో విద్య.

గుండ్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీ డే పరిశీలించిన సూపర్వైజర్ సంతోష.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 23:



మెదక్ జిల్లా. శివంపేట మండల అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల ఆట పాటల ద్వారా విద్య బోధన చేస్తామని ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ సంతోష తెలిపారు. శనివారం మండలంలోని గుండ్లపల్లి అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి ఈసిసిఈ (ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ )డే లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంతోష మేడం మాట్లాడుతూ ప్రతి నెల నాలుగో శనివారం అన్ని అంగన్వాడి కేంద్రాల్లో ఈసీసీఈ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నెలరోజులపాటు అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు నేర్పిన ఆటలు పాటలు, కథలకు, సంబంధించి ప్రగతి నివేదికను తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుందన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం, పాలు, కోడిగుడ్లు ఇస్తున్నామని చెప్పారు. పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యాబోధన జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు చేపట్టాలని జిల్లాలో అన్ని సంక్షేమ వసతి గృహాల ప్రిన్సిపల్స్, వార్డెన్స్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌ఆదేశం

ప్రజా గొంతుక (మెదక్ ప్రతి నిధి)






శనివారం ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాల, కేజీబీవీ, రెసిడెన్షియల్, అర్బన్ రెసిడెన్షియల్ విద్యార్థులకు ఫుడ్ పాయిజింగ్ జరగకుండా, నాణ్యమైన ఆహారం అందించే అంశంపై సంబంధిత, అన్ని సంక్షేమ వసతి గృహాల జిల్లా అధికారులు, హాస్టల్ వార్డెన్స్, ప్రిన్సిపల్స్ తో కలెక్టర్ సమీక్షించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూవసతి గృహాలకు సరఫరా అవుతున్న బియ్యం, సరుకుల నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. ముడి సరుకులు నిలువచేసే స్టోర్ రూమ్ లో పరిశుభ్రంగా ఉంచాలని, వంట పాత్రలు క్లీనింగ్లో జాగ్రత్తలు తీసుకోవాలని, వంట చేసే సిబ్బంది పరిశుభ్రంగా ఉండాలని సబ్బుతో చేతులు కాళ్లు శుభ్రపరచుకోవాలని, నాణ్యమైన సన్న బియ్యం, తాజా కూరగాయలు తో మెనూ సిద్ధం చేయాలన్నారు. భోజనం సిద్ధం చేసి పాఠశాల వసతి గృహాల విద్యార్థులకు అందించేటప్పుడు తప్పనిసరిగా వంటను టేస్ట్ చేయాలని, ఆ విధంగా చేసిన యెడల ఆహార పదార్థాల నాణ్యత రుచులు తెలుస్తాయని, ఏమైనా ఆహారం కల్తీ జరిగిన వెంటనే గుర్తించి విద్యార్థులకు ఆహారం వలన పాయిజన్ జరగకుండా చర్యలు చేపట్టి వచ్చున్నారు.పప్పులు, ఇతర దినుసులు మరియు ఇతర సరఫరా సామగ్రి నాణ్యతను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు.ఆర్.ఓ ప్లాంట్లు పనితీరును పరిశీలించాలని సురక్షిత మంచినీరు అందించాలని సూచించారు. వారానికి కనీసం మూడు సార్లు వసతి గృహాలను పరిశీలించాలని స్పష్టం చేశారు. నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వచ్చే మంగళ, బుధవారాలలో వంట చేసే సిబ్బందికి శిక్షణ నిర్వహించాలని శిక్షణలో పాఠశాలలు,హాస్టల్స్ లో సన్న బియ్యం తాజా కూరగాయలతో నాణ్యమైన భోజనం తయారు చేసి పరిశుభ్రతతో విద్యార్థిని విద్యార్థులకు వడ్డించే విధానం పూర్తి అవగాహన చేయాలన్నారు.ప్రతి శుక్రవారం ఫుడ్ విత్ చిల్డ్రన్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ ఆహార నాణ్యతను పరిశీలించే కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. ఏదేని నాణ్యతలో లోపించి విద్యార్థులు ఇబ్బందులు పడితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అన్ని వసతి గృహాలును మండల ప్రత్యేక అధికారులు, లు తనిఖీలు నిర్వహించి నివేదికలు సేకరించాలని సూచించారు.అంతకుముందు హైదరాబాదు నుండి చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి అన్ని జిల్లా కలెక్టర్లకు సంక్షేమ వసతిగృహాల నాణ్యమైన భోజనం అందించడం పై సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సెల్ కాన్ఫరెన్స్లో మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అన్ని సంక్షేమ వసతిగృహాల్లో సమస్యల నివృత్తికి జిల్లాస్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఇందులో అదనపు కలెక్టర్ నగేష్ ప్రత్యేక అధికారిగా, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్, పౌరసరఫరాల శాఖ అధికారి వీరందరూ సమన్వయంతో అన్ని సంక్షేమ వసతిగృహాలు రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించి, లోటుపాట్లను సవరించే ప్రక్రియ చేపట్టేందుకు పగడ్బందీగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు,ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ ,జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి నీలిమ, ఎస్సీ సంక్షేమ అధికారి, శశికళ,బీసీ సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్, మైనారిటీ సంక్షేమ అధికారి జె మాళ్ళనాయక్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించిన ఎంపీ డీకే అరుణ

తెలంగాణలో దేవాలయాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచన
"దేవాలయాల జోలికొస్తే ఊరుకునేది లేదు" – ఎంపీ డీకే అరుణ
షాద్ నగర్, నవంబర్ 23 (ప్రజా గొంతుక ):



షాద్ నగర్ పట్టణంలోని జానంపేట బస్వన్న దేవాలయంలో శివలింగం ధ్వంసమైన ఘటనపై ఎంపీ డీకే అరుణ శుక్రవారం దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో దేవాలయాలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు.ఆమె పేర్కొన్నదేమిటంటే, "హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా తెలంగాణలో ఇన్ని దాడులు జరుగుతుండడం బాధాకరం. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకుందో ప్రజల ముందు స్పష్టంగా చెప్పాలి. దేవాలయాలపై ఇలాంటి చర్యలు మళ్లీ పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి. ప్రతి దేవాలయంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం అత్యవసరం."ఎంపీ అరుణ, పోలీసు అధికారులను కలుసుకుని ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాలమూరు ప్రాంతానికి చెందిన నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, చెంది మహేందర్ రెడ్డి, ఆకుల ప్రదీప్, చెట్ల వెంకటేష్, భూపాల చారి, మోహన్ సింగ్, మనోహర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, కుడుముల బాలరాజ్, మురళి, వెంకటేష్, మహేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, దొడల వెంకటేష్, మహేష్, గణేష్, కాసజు శివ, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఎంపీ అరుణ హిందువుల భక్తి స్థలాలపై జరుగుతున్న దాడులను సీరియస్‌గా తీసుకోవాలని, ఇలాంటి చర్యలు మానుకోవాలని హెచ్చరించారు.

# సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఐదవ రోజు విజయవంతంగా కొనసాగుతున్న ఉచిత వైద్య శిబిరం

కంటి శుక్లాల ఆపరేషన్ల ప్రక్రియ ప్రారంభం
సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, %ూూాఖ జూాకల్వకుర్తి, నవంబర్ (ప్రజా గొంతుక)







కల్వకుర్తి నియోజకవర్గంలో సంపూర్ణ అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలు ఐదవ రోజుకు చేరుకున్నాయి. శనివారం ఈ శిబిరాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ మరియు %ూూాఖ జూా% సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఉచిత కంటి వైద్య సేవలను అందించడం ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు. ఈ శిబిరంలో ఇప్పటివరకు 3500 మందికి సేవలు అందించామని, 2500 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 1800 మందికి పైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశామని వివరించారు. కంటి శుక్లాల ఆపరేషన్ కోసం 100 మందికి పైగా సెలెక్ట్ అయ్యారని, ఈ నెల 27 వరకు ఆపరేషన్లు పూర్తవుతాయని తెలిపారు.ఆపరేషన్ల ప్రక్రియ: 30 మందికి విజయవంతంగా ఆపరేషన్లు పూర్తయ్యాయి.27 నవంబర్ వరకు విడతల వారీగా ఆపరేషన్లు కొనసాగుతాయి.25 నవంబర్ సోమవారంతో కంటి పరీక్షలు ముగియనున్నాయి.విజన్ 2028:సుంకిరెడ్డి, పేర్కొన్నదేమిటంటే, వచ్చే నాలుగేళ్లలో విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో విశేష సేవలు అందించేందుకు కృషి చేస్తామని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించడంపై దృష్టి సారిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోలీస్ చంద్ర శేఖర్,కూడా పాల్గొని శిబిరాన్ని సందర్శించారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు:రచ్చ శ్రీరాములు, జైపాల్ రెడ్డి, నరేందర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ఖాదర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్, మైసయ్య, మల్లేష్ నాయక్, కొండల్ రెడ్డి, అభినవ్ రెడ్డి, ఇమ్రాన్, కొండల్ యాదవ్, రమేష్ నాయక్, మల్లయ్య, రఘు, శేఖర్, యాదయ్య, శ్రీపతి, శ్రీను, నరేష్, మహేష్, కాకిశివ, భాస్కర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.సంక్షిప్తం:ఈ శిబిరం కంటి సంబంధిత వైద్య సేవలు అందించడంలో నిరుపేదలకు మేలైన అవకాశం కల్పిస్తోంది. ఈ ప్రాజెక్ట్ కల్వకుర్తి నియోజకవర్గంలో వైద్య రంగంలో ఒక నూతన అధ్యాయం ప్రారంభించనుంది.



# డ్రాఫ్ రో బాల్ టోర్నమెంట్ ఛాంపియన్షిప్ పోటీలు ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నంలోని స్థానిక గురుకుల విద్యా పిట్ పాఠశాల యందు,తెలంగాణ రాష్ట్ర స్థాయి మూడవ సబ్–జూనియర్ మరియు, రెండవ జూనియర్ బాల – బాలికల డ్రాప్ రొ బాల్ ఎంపిక మరియు టోర్నమెంట్ను ఛాంపియన్షిప్,ను స్థానిక ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి. స్రవంతి చందు గురుకుల విద్యాపీఠ్ పాఠశాలల కరస్పాండెంట్ శ్రీ. శ్రీనివాస రావు అలాగే తెలంగాణ డ్రాప్ రోబాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి. రహమత్ కొబ్బరికాయ కొట్టి , రిబ్బన్ కట్ చేసి, క్రీడా పోటీలను ప్రారంభించారు.ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మున్సిపల్ చైర్ పర్సన్ క్రీడాకారులకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే క్రీడలు మానసిక ,ఉల్లాసానికి, మరియు ఉద్యోగ – అవకాశ లు, పొందడానికి స్పోర్ట్స్ – కోటా అనేది ఎంతో తోడ్పడతాయని తెలియజేశారు.గురుకుల పాఠశాల కరస్పాండెంట్ శ్రీ. శ్రీనివాస రావు మాట్లాడుతూ చదువుతోపాటు,క్రీడలు, కూడా ఎంతో ప్రాముఖ్యం అని తెలియజేశారు. క్రీడల ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు కూడా సాధించవచ్చు అని, తెలియజేశారు.ఈ క్రీడా పోటీలకు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి సుమారుగా 100 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడ పోటీలో గెలుపొందిన క్రీడాకారులు , వచ్చే జనవరి నెలలో జరిగే జాతీయస్థాయి డ్రాప్ రొ బాల్ ఛాంపియన్షిప్ పోటీల్లో, పాల్గొంటారని తెలంగాణ రాష్ట్ర డ్రాప్ రొ బాల్ అసోసియేషన్ , రాష్ట్ర కార్యదర్శి ఎం.డి. రహమత్ తెలిపారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టెక్నికల్ అబ్జర్వ్ కమిటీ కార్యదర్శి, ఎం.డి. అక్బర్ బాబా,రంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రెటరీ . శ్రీ.సురేందర్ రంగారెడ్డి జిల్లా టెక్నికల్ అబ్జర్వ్ కమిటీ, అనూష నల్గొండ జిల్లా కార్యదర్శి,చంద్రశేఖర్ మరియు రాము ఇతర పి.ఈ.టి లు లింగస్వామి తెలంగాణ రాష్ట్ర కోచ్ . గౌరీ శంకర్, సుధాకర్ శ్రీను, అభిలాష్, మొదలగువారు పాల్గొన్నారు.

# షాద్ నగర్ లో మత కల్లోలాలకు కుట్రపై ఆందోళన

మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ షాద్ నగర్ శివాలయంలో శివలింగం మాయం ఘటన
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో





రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని జానంపేట వివేకానంద కాలనీలో గల పురాతన శివాలయంలో శివలింగం అపహరణ, విగ్రహాల ధ్వంసం ఘటనపై మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఆలయాన్ని సందర్శించిన ఆమె, ఈ ఘటన రాష్ట్రంలో దేవాలయాలపై జరుగుతున్న కుట్రపూరిత దాడులలో ఒక భాగమని ఆరోపించారు.డీకే అరుణ ప్రకటనడీకే అరుణ మాట్లాడుతూ, "తెలంగాణలో తరచూ దేవాలయాలపై దాడులు జరగడం హిందువుల మనోభావాలను దెబ్బతీసే కుట్ర. గణపతి, నంది విగ్రహాలను ధ్వంసం చేయడం, శివలింగం మాయం కావడం వంటి సంఘటనలు మత కల్లోలాలు సృష్టించడమే లక్ష్యంగా జరుగుతున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలి," అని డిమాండ్ చేశారుపోలీసుల నిర్లక్షంపై విమర్శలుఆమె పోలీసుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, శివలింగం జాడను ఇప్పటివరకు కనిపెట్టలేకపోవడం అన్యాయమని వ్యాఖ్యానించారు. ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం సీరియస్‌గా స్పందించి, దాడులకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీకే అరుణ హితవు పలికారు.మత కల్లోలాల సృష్టికి కుట్రఈ దాడుల వెనుక ఉన్న కుట్ర హిందూ మతస్థుల మనోభావాలను దెబ్బతీయడం మరియు మత కల్లోలాలను ప్రేరేపించడమేనని డీకే అరుణ ఆరోపించారు. దేవాలయాలపై దాడులను ప్రభుత్వం అరికట్టాలని, ఇటువంటి ఘటనల పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆమె కోరారు.కార్యక్రమంలో పాల్గొన్న వారుఈ సందర్భనలో డీకే అరుణతో పాటు బీజేపీ రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, చెట్ల వెంకటేష్, ఎంకనోళ్ళ వెంకటేష్, కాసోజు శివ, ఆకుల ప్రదీప్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.నిరసన వ్యక్తం చేసిన నేతలుఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి దర్యాప్తు వేగవంతం చేసి నిందితులను పట్టుకోవాలని డీకే అరుణతో పాటు బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.

## స్వామి వారి ఆలయ అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తా - ఎంపీ అరుణమ్మ

సంజీవపురం వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు
కొందుర్గు మండలం, నవంబర్ 23(:ప్రజా గొంతుక )



కొందుర్గు మండలంలోని వెంకిరాల సంజీవపురం గ్రామంలో పురాతన వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన సామూహిక వ్రతాల పూజ కార్యక్రమానికి మహబూబ్ నగర్ ఎంపీ అరుణమ్మ,హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.పురాతన దేవాలయం చరిత్ర:ఆలయ చరిత్ర, పరిపాలనా విశేషాలు గురించి ఆలయ కమిటీ సభ్యులు ఎంపీ వారికి వివరించారు. స్వామి వారి ఆలయానికి అవసరమైన అభివృద్ధి పనులకు తన వంతు సహకారం అందిస్తానని ఎంపీ అరుణమ్మ,హామీ ఇచ్చారు.సన్మానం:ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎంపీ అరుణమ్మ వారికీ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, భూపాల చారి, శివారెడ్డి, ప్రభులింగం, లక్ష్మీకాంత్ రెడ్డి, మనోహర్ రెడ్డి, మచ్చ సుధాకర్ రావు, కాటం రాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ గారి పర్యటన ఆలయ అభివృద్ధికి కొత్త ఆశలను రేకెత్తిస్తోంది.

## మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి బయలుదేరిన దళిత నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నాగార్జున సాగర్ నియోజక వర్గం: నవంబర్:23

నల్గొండలో జరుగుతున్న మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి నాగార్జునసాగర్ నియోజకవర్గ మాదిగలు అన్ని మండలా ల నుండి అత్యధికంగా హాలియా పట్టణ కేంద్రానికి తరలివచ్చి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని నేడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మాదిగలు ఐక్యంగా ఏర్పాటు చేసిన సభకు బయలుదేరిన మాదిగ జాతి ఉద్యమ నాయకులు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గౌరవ వర్ధన్నపేట శ్రీ కేఆర్ నాగరాజు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయం వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ డివిజన్ పరిధిలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) 7మంది లబ్ధిదారులకు సుమారు 1 లక్షల 98 వేల రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేసిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు.ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు....ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ ఈద్దుర్ల అరుణ విక్టర్ డివిజన్ అధ్యక్షుడు చింత ప్రకాష్ సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలపై దాడులు: హిందూ సంఘాల ఆందోళన

షాద్‌నగర్‌లో రాస్తారోకో, ధర్నా నిర్వహణఫరూఖ్‌నగర్ బసవన్న దేవాలయ ఘటనపై ఆగ్రహం
నిందితులను గుర్తించి కఠిన శిక్ష విధించాలని డిమాండ్షాద్‌నగర్, నవంబర్ 23:ప్రజా గొంతుక



ఫరూఖ్‌నగర్ బసవన్న ఆలయంలో శివలింగం ధ్వంసం ఘటన పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ, హిందూ సంఘాలు రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణ చౌరస్తాలో భారీ ఆందోళన చేపట్టాయి. భజరంగ్ దళ్ పిలుపు మేరకు విశ్వహిందూ పరిషత్ (%ఎన్హూ%), హిందూ వాహిని, మరియు ఇతర హిందూ సంఘాల కార్యకర్తలు రాస్తారోకో చేపట్టి మానవహారం నిర్వహించారు.నాయకుల వ్యాఖ్యలు:ఈ సందర్భంగా కొత్తకోట ధర్మశాస్త్ర పీఠాధిపతి శివానంద స్వామి గారు, హిందూ సంఘాల పలువురు నాయకులు మాట్లాడుతూ:"దేవాలయాలపై దాడులు హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నాయి" అని తెలిపారు."రెండు రోజులుగా ఘటన జరిగినా, నిందితులను పట్టుకోలేకపోవడం ప్రభుత్వం వైఫల్యం" అని విమర్శించారు."దుండగులను గుర్తించినప్పటికీ, మతిస్థిమితం లేని వారిగా ముద్ర వేయడం హిందువులను అవమానించడమే" అన్నారు.ప్రభుత్వంపై విమర్శలు:వక్తలు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ:"తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే హిందూ దేవాలయాలపై దాడులు విపరీతంగా పెరిగాయి" అన్నారు."సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోవడం లేదు" అని ఆరోపించారు."పోలీసులను కేవలం సభలకు, బందోబస్తులకు మాత్రమే వినియోగిస్తున్నారు" అని విమర్శించారు.హిందూ సంఘాల డిమాండ్లు:

1. దేవాలయాలపై దాడి చేసిన వారిని తక్షణమే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి.
2. హిందూ దేవాలయాలకు భద్రత కల్పించాలి.
3. హిందువుల మనోభావాలను కాపాడేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి.

భారీ పాల్గొనడం:ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ సభ్యులు, యువకులు, మరియు హిందూ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హిందూ దేవాలయాలను కాపాడేందుకు అవసరమైతే హిందువులంతా ఏకమై పోరాటం చేస్తామని హెచ్చరించారు.ర్యాలీకి పోలీసుల అడ్డంకి:హిందూ సంఘాల ర్యాలీకి పోలీసులు అడ్డంకులు సృష్టించడం పట్ల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. "దుండగులపై చర్యలు తీసుకోకుండా, హిందువులపై ఆంక్షలు పెట్టడం బాధాకరం" అని చెప్పారు.ఈ ఆందోళన ప్రభుత్వాన్ని నిద్రలేపేందుకు చేపట్టిన మొదటి చర్యగా హిందూ సంఘాలు పేర్కొన్నాయి.



## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదాలు అందజేసిన గుర్రం వెంకటేశం విమల దంపతులు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయం చౌటుప్పల నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో అయ్యప్ప దీక్షాపరులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించిన భక్తులు గుర్రం వెంకటేశం విమల దంపతులు మరియు వారి కుమారులు కోడలు గుర్రం భాస్కర్ దేవి ప్రియ దంపతులు మరియు గుర్రం ధనుంజయ రాజేశ్వరి దంపతులు అన్నప్రసాద వితరణ నిర్వహించారు ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం నిర్వహించడం చాలా ఆనందంగా తృప్తిగా ఉన్నదని మా కుటుంబాన్ని అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ ప్రతి సంవత్సరం అయ్యప్పలకు అన్న ప్రసాద వితరణ నిర్వహించి శక్తిని ఇవ్వాలని కోరుకుంటున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బొబ్బిల్ల మురళి గురుస్వామి, కామిశెట్టి భాస్కర్ గురుస్వామి, తూర్పాటి శంకర్ స్వామి, ఉప్పు ఆంజనేయులు స్వామి, మోగుదాల రమేష్ గౌడ్, బొడిగె బాలకృష్ణ గౌడ్, కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, తాడూరు పరమేశ,గోషిక నరసింహ, తూర్పాటి నరసింహ, గోశిక బాలరాజు, భీమిడి మోహన్ రెడ్డి, సుక్క సుదర్శన్, రాజశేఖర్ రెడ్డి, త్రిందాసు జగన్నాథ్ స్వామి, తదితర అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.



## మహారాష్ట్ర గడ్డ మీద బీజేపీ జెండా

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

భారత ప్రధాని అభినవ సర్దార్ శ్రీ నరేంద్ర మోడీ సారథ్యంలోని భారతీయ జనతా పార్టీ కి మహారాష్ట్రలో మరొకసారి పట్టం కట్టినందుకు మహారాష్ట్ర ప్రజలకు చౌటుప్పల్ మున్సిపల్ మరియు మండల శాఖ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తూ,చౌటుప్పల్ పట్టణంలో బాణాసంచా కాల్చడం జరిగింది. భారత ప్రజలు దేశమంతా భారతీయ జనతా పార్టీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, ఈ దేశానికి బీజేపీ శ్రీరామరక్ష అని,ప్రపంచ ఆర్థిక స్థితిగతులు, అలజడి,ఉద్రిక్తతలను గమనిస్తు.... నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారత్ లో సుస్థిర శాంతి సూపరిపాలన కావాలని కోరుకుంటున్న దేశ ప్రజలు రాబోయే కాలంలో తెలంగాణలో కూడా బిజెపి ఫాగ వేస్తుందని కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకపోగా, మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి పోయి ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తే, మహారాష్ట్ర ప్రజలు రేవంత్ పై ఉమ్ము వేసి పంపించినారని, ఇకనైనా సిగ్గు తెచ్చుకొని తెలంగాణ అభివృద్ధికి పాటుపడాలని, కారుకూతలు మాని ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి కృషి చేయాలని నినదీస్తూ ఊరేగింపు నిర్వహించి బాణాసంచా కాల్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో దూడల బిక్షం గౌడ్, రమణగోని శంకర్, పోలోజు శ్రీధర్ బాబు, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేష్ యాదవ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, బత్తుల జంగయ్య గౌడ్, దానోజు బిక్షమాచారి కాసుల వెంకటేశం, ముత్యాల భూపాల్ రెడ్డి, మునగాల తిరుపతిరెడ్డి ఉబ్బు బుచ్చయ్య, కట్ట కృష్ణ, బుడ్డా సురేష్, వనం ధనుంజయ, కడారి ఐలయ్య, ఫకీరు శ్రీనివాసరెడ్డి, లగోని పాండు గౌడు, పబ్బు వంశీ, కాయితి ముత్యాలు, పర్ని శేఖర్ రెడ్డి, కానుగు కొండల్, కానుగు శేఖర్, బొలెముని శ్రీశైలం, పోలోజు భాస్కర్, దామోదర్ రెడ్డి, కృష్ణ, బాతరాజు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై ఇల్లు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

కొందరు తమ తెలివితేటలకు పదును పెట్టి చిత్రవిచిత్ర ప్రయోగాలు చేస్తుంటారు. కొందరు పాత వాహనాల విడి భాగాలతో సరికొత్త వాహనాలను తయారు చేస్తుంటే.. ఇంకొందరు ఇళ్లల్లోని వస్తువులను చిత్రవిచిత్రంగా వాడుతూ అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తుంటారు. మరికొందరు అతి తెలివిగా ఆలోచిస్తూ ఎవరూ చేయని ప్రయోగాలు చేస్తుంటారు. ఇలాంటి విచిత్ర ప్రయోగాలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంటాయి. తాజాగా, ఇలాంటి వీడియో ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఓ వ్యక్తి తన ఇంటిని నిర్మించిన విధానం చూసి అంతా అవాక్కవుతున్నారు. ఈ వీడియోను చూసిన వారంతా.. "ఈ ఇల్లు కట్టిన ఇంజినీర్‌కు చేతులెత్తి మొక్కాల్సిందే".. అంటూ కామెంట్లు చేస్తున్నారు.సోషల్ మీడియాలో ఓ వీడియో తెగ వైరల్ అవుతోంది. సాధారణంగా ఇంటిని నిర్మించే సమయంలో సరిపడా స్థలం చూసుకుని, అందులో పునాదులు తవ్వి నిర్మాణం మొదలుపెడతారు. అయితే కొందరు తమ ఇళ్లను చిత్రవిచిత్రంగా నిర్మించడం చూస్తుంటాం. తాజాగా, వైరల్ అవుతున్న వీడియోలో ఓ వ్యక్తి తన ఇంటిని అంతా అవాక్కయ్యేలా నిర్మించాడుఇల్లు నిర్మించేందుకు స్థలం లేకున్నా కూడా నిర్మించి తీరాలని కంకణం కట్టుకున్నాడు. ఇందుకోసం ఏకంగా తన ఇంటిని రోడ్డుపైనే నిర్మించేశాడు. ఇందుకోసం రోడ్డుకు రెండు వైపులా పిల్లర్స్‌ను నిర్మించి, వాటిపైన ఇంటి నిర్మాణం చేపట్టాడు. రోడ్డుపై మొత్తం రెండస్తుల ఇంటిని నిర్మించి అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తున్నాడు. రోడ్డుపై విచిత్రంగా నిర్మించిన ఈ ఇంటిని అంతా ఆసక్తిగా గమనిస్తున్నారు.కాగా, ఈ ఇంటికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. దీనిపై నెటిజన్లు వివిధ రకాలుగా స్పందిస్తున్నారు.



## నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో పాల్గొన్న పొంగులేటి.తెల్లం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, సమాచార మరియు గృహనిర్మాణ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేడు భద్రాచలం పర్యటనకు విచ్చేసిన సందర్భంగా ఘనస్వాగతం పలుకుతూ, శ్రీ సీతారామచంద్రస్వామివారి దర్శనం అనంతరం కేకే ఫంక్షన్ హాల్ వేదికగా జరిగిన నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాసంక్షేమ కార్యక్రమాలపై.జిల్లా మరియు నియోజకవర్గస్థాయి అధికారులతో జరిగిన సమీక్షా సమావేశాల్లో మంత్రి తో కలిసి పాల్గొని మాట్లాడుతున్న నియోజకవర్గ శాసనసభ్యులు.ప్రజాసేవకులు తెల్లం వెంకటరావు ఈ సమావేశంలో.జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్-జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పలు నియోజకవర్గాల మాజీ ప్రజాప్రతినిధులు-జిల్లా నియోజకవర్గ సంబధిత అధికారులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,యువజన శ్రేణులు, మరియు అనుబంధ సంఘాల ప్రతినిధులు-మీడియా మిత్రులు,పార్టీ సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు చేయూతగా నిలిచిన ఎమ్మెల్యే తెల్లం




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణానికి చెందిన నిరుపేద దివ్యాంగ కుటుంబానికి ఆర్థిక పునరావాస పథకం క్రింద మంజూరైన సుమారు రూ??. 5,30,000/- లక్షల విలువగల చెక్కులను ఆయా సంబధిత చైల్డ్ వెల్ఫేర్ అధికారిణి శ్రీమతి లేనినా సమన్వయంతో సంబధిత లబ్ధిదారులకు క్యాంపు కార్యాలయం వేదికగా అందజేసిన నియోజకవర్గ శాసనసభ్యులు ప్రజాసేవకులు తెల్లం వెంకటరావుఈ కార్యక్రమంలోభద్రాచలం మండల నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు ఐదు రూపాయల భోజనాన్ని అమలు చేయాలి: నర్సగిరి



ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

శంషాబాద్, భవన నిర్మాణ కార్మికుల కోసం ఐదు రూపాయల భోజన పథకాన్ని అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు నర్రగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆందోళన కారణాలు:శంషాబాద్ అడ్డాలో భవన నిర్మాణ కార్మికులు గంటల తరబడి రోడ్డు పైన పనుల కోసం ఎదురు చూస్తున్నారు.తగిన సౌకర్యాలు లేకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.డిమాండ్లు:ీకార్మికులు ఉండడానికి షెడ్డులు నిర్మించాలి.ీటాయిలెట్స్, మంచినీటి సదుపాయం కల్పించాలి.ీ భవన నిర్మాణ కార్మికులకు ఐదు రూపాయల భోజన పథకాన్ని తక్షణమే అమలు చేయాలి.ీప్రభుత్వానికి హెచ్చరిక:నర్రగిరి తన ప్రకటనలో ప్రభుత్వాన్ని లిహెచ్చరిస్తూ:రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే, భవన నిర్మాణ కార్మికులతో కలిసి శంషాబాద్ తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు."కార్మికుల హక్కుల కోసం పోరాడడం అనివార్యం" అని నర్రగిరి స్పష్టం చేశారు.ఈ డిమాండ్లను మున్సిపల్ అధికారులు మరియు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిశీలించి అమలు చేయాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు.

## ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్ బాధ్యతయుతంగా ఎనిమరేటర్ గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక,విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే ( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ) చెల్లాపూర్ గ్రామంలో పూర్తి చేసి అట్టి ఫార్మ్లలను మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ కు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్, మరియు దస్తయ్య పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పైలెట్ ప్రాజెక్టు క్రింద మెదక్ జిల్లాకు చోటు

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.
ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది)



శనివారం హవేలీ ఘన్పూర్ మండలం లింగసాన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మండ్ల సర్వే తీరును కలెక్టర్ పరిశీలించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో తెలంగాణ రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు కింద మెదక్, నిజామాబాద్, మహబూబ్ నగర్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు ఎంపిక కాబడినట్టు కలెక్టర్ తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద మన మెదక్ జిల్లాకు చోటు దక్కడం, అభినందనీయమని,ఇందులో హవేలీ ఘన్పూర్ మండలం లింగ్ సాన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సర్వే తీరును సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగ్ సాన్ పల్లి గ్రామం, మెదక్ మున్సిపాలిటీలో వార్డ్ నెంబర్-05 ఇందిరమ్మ ఇండ్ల. సర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు. సర్వే వేగం పెంచాలని,తెలంగాణలో సొంత జాగా ఉండి ఇండ్లు లేని నిరుపేదలకు తొలిదశలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు, ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ ఈ నర్సింలు, ఈఓడియం సందీప్ హవేలీ ఘన్పూర్ ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ సంధ్య సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజపాలన విజయోత్సవ సన్నాహక సమావేశం



కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా ప్రజా పాలన విజయోత్సవ సన్నాహక సమావేశం.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్తూ ప్రజలకు చేరువ చేయాలని సూచించారు.అదే విధంగా ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల లబ్ధిదారులతో కలిసి పెద్ద ఎత్తున సంబురాలు నిర్వహించాలని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి , మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరీ ప్రభాకర్ రెడ్డి,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మీ, రాష్ట్ర అధ్యక్షులు గుంజా శ్రీనివాస్, సీనియర్ నాయకులు అవిజే జేమ్స్,దమ్మని శ్రవణ్ కుమార్, గూడ ఐలయ్య గౌడ్, లక్ష్మా రెడ్డి, బొడ్డు వేంకటేశ్వర రావు, పాల కృష్ణ, రషీద్ బేగ్, ఫలహ్ ఉర్ రహ్మాన్, మైసిగారి శ్రీనివాస్, డివిజన్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, ఎస్సి - ఎస్టీ సెల్ నాయకులు, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు, ఐ ఎన్ టీ యు సీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యుత్తు ప్రమాదానికి గురై మరణించిన బాధిత కుటుంబ సభ్యులకు 5లక్షల చెక్కు అందజేత



ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 48 డివిజన్ చెందిన రామిండ్ల విజయకుమార్ ఇటీవలే ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంలో మరణించగా విద్యుత్ శాఖ వారు రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఎక్స్గ్రేషియా గా మంజూరు అయిన రూ.5 లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు ఈ రోజు బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ట్రాన్స్కో అధికారులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును అందించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట మాజీ కార్పొరేటర్ అబుబాకర్, డివిజన్ అధ్యక్షుడు సింగారపు రవి ప్రసాద్, నాయకులు ఇప్ప శ్రీకాంత్, దొంగల కుమార్ మరియు విద్యుత్ శాఖ అధికారులు %ూాం% సుబ్రహ్మణ్యం, %ూావ% శ్రీధర్, తదితరులు ఉన్నారు.

## నీలం నరేందర్ కు మాతృవియోగం

వలిగొండ నవంబర్ 23 ప్రజా గొంతుక ప్రతినిధి.



మండల పరిధిలోని గోపరాజు పల్లి గ్రామానికి చెందిన కలం నిఘ రిపోర్టర్ నీలం నరేందర్ మాతృమూర్తి నీలం సుశీల గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం ఉదయం మృతి చెందింది. ఆమె మృతిపట్ల వలిగొండ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు ఆమె మృతిపట్ల శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## వేములవాడ రాజరాజేశ్వరి సన్నిధిలో గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి



ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:కార్తీక మాసం సందర్భంగా వేములవాడలోని రాజరాజేశ్వరి దేవస్థానంలో గుండంలో స్నానం అనంతరం స్వామి దర్శనం చేసుకుని దీపాలు వెలిగించిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి వారి వెంట మిత్రులు శేఖర్ గన్మెన్ పవన్ తదితరులు దర్శనం చేసుకున్నారు.

## డిసెంబర్ 21న జరిగే 2 కే రన్ పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి ఉత్తమ్



హైదరాబాద్ భారత శక్తి నవంబర్ 23

తెలంగాణ విద్య సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 21 న హైదరాబాద్ నెక్లెస్ రోడ్డు నందు జరగనున్న డ్రగ్స్ రహిత సమాజం కోసం 2కే రన్ తెలంగాణ పోస్టర్ ను ఇరిగేషన్ మరియు సివిల్ సప్లై శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ చేయటం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాదకద్రవ్యల పట్ల తెలంగాణ ప్రభుత్వం యంత్రాంగం కఠినంగా వ్యవహారిస్తుందని యువత డ్రగ్స్ బారిన పడి భవిష్యత్తుని కోల్పోవడమే కాకుండా తల్లిదండ్రులకూ తీవ్ర మనోవేదనకు గురిచేసిన వాళ్ళు అవుతున్నారన్నారు. సమాజంలో ఉన్న విద్యావంతులు మేధావులు అందరు ఈ గొప్ప కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ విద్య సమితి అధ్యక్షులు పెండెం తారక్ గౌడ్ మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మలనలో ప్రతి ఒక్కరు తమవంతు సహకారం ప్రభుత్వానికి అందించాలన్నారు.హుజూర్ నగర్ గౌడ సొసైటీ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లపూదాసు కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో హుజూర్ నగర్ నియోజకవర్గంలో డ్రగ్స్ నిర్మూలనకు భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో అశోక్, మంత్రి రాజు, పరమేష్, గణేష్ నాయక్, సంజయ్ ముదిరాజ్, శ్యామ్ రెడ్డి ఇతరులు పాల్గొన్నారు

## తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బిఆర్ నాయుడుకు ఘనంగా సన్మానం

పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ఘనపూర్ గ్రామ వాసి హైదరాబాద్ లో తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి చైర్మన్ బీఆర్ నాయుడు ను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక మచ్చలేని వ్యక్తి నీతి నిజాయితీకి నిలువెత్తు పేరు బీహార్ నాయుడు గతంలో తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు విషయంలో ఒక దరిద్రం చేయడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. అదేవిధంగా మళ్లీ తిరుమల తిరుపతి దేవస్థానం సరైన మార్గంలో ఉండాలని ప్రపంచంలో ప్రసిద్ధిగాంచిన దేవస్థానం అభివృద్ధి చెందాలని బి అర్ నాయుడుకు ఇవ్వడం గొప్ప విషయమని అన్నారుఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ శ్రీనివాస్,కుమ్మరి బాలు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## చాకరిమెట్లలో సత్యనారాయణ వ్రతాలు భక్తజన సందోహం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 23 :





మెదక్ జిల్లా. శివంపేట మండలం, చిన్న గొట్టిముక్కల గ్రామపంచాయతీ పరిధిలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక మాసం సందడి నెలకొంది. శనివారం వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తుల స్వామి వారిని దర్శించుకొని మొక్కలు చెల్లించుకున్నారు. వందలాదిమంది భక్తులు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా దేవాలయ చైర్మన్ ఆంజనేయ శర్మ, ఈఓ శ్రీనివాస్ ఏర్పాట్లు చేశారు. నాగిరెడ్డి గూడెం కు చెందిన ప్రభాకర్ రెడ్డి కార్తీక మాసం రోజులు అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నారు.

## 26 కోట్ల రూపాయల నిధులతో...

మెదక్ కు నర్సింగ్ కళాశాల మంజూరు

- మెదక్ నియోజక వర్గానికి నూతన ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజురు
- రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు పోలీస్ యంత్రాంగం కృషి చేయాలి - మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్.

ప్రజా గొంతుక (మెదక్ ప్రతి నిది)



మెదక్ నియోజక వర్గానికి 26 కోట్ల రూపాయలతో నర్సింగ్ కళాశాలను మంజూరు, చేసిందని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత పదేండ్లలో తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో మెదక్ జిల్లాకు తీరని అన్యాయం జరిగిందని ఆయన విమర్శించారు. మెడికల్ కళాశాల విషయంలో ఆనాటి ప్రభుత్వం కొబ్బరికాయలు కొట్టి మమా అనిపించుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోపే మెదక్ జిల్లాకు మెడికల్ కళాశాలతో పాటు నర్సింగ్ కళాశాలను మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో 26 నియోజక వర్గాలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్ లను మంజూరు చేయడం జరిగిందని, అందులో మెదక్ నియోజక వర్గం కు 1 ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయ్యిందని ఆయన పేర్కొన్నారు,రోడ్డుప్రమాదాలను అరికట్టాలి,మెదక్ జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు పోలీస్ యంత్రాంగం కృషి చేయాలని నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ఆదేశించారు. శుక్రవారం మెదక్ నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై పర్యటించిన ఆయన పట్టణంలోని పిల్లికొట్టాల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై పోలీసులతో మాట్లాడారు. ప్రమాదాలు జరగకుండా పలు జాగ్రత్తలతో పాటు మద్యం సేవించి వాహనాలను నడపవద్దని ఆయన పేర్కొన్నారు.

## దివ్యంగులకు అండగా సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 23 చిక్కిరి శ్రీకాంత్



మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలం దన్నారం గ్రామానికి చెందిన దివ్యంగుడు " కొంగర.సతయ్య " గత కొన్నిరోజుల ముందు సబితమ్మ ని కలిసి నాకు ఒక కాలు లేనందున కర్రల సహాయంతో నవడం కాష్టంగా ఉంది నాకు మూడు చక్రాల వాహనం ఇప్పించాలని కోరగా మానవతా దృక్పథంతో ఆలోచించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి స్పందించి ఈరోజు ముడు చేక్రాల వాహనం అందజేశారు. సబితమ్మకి ఎల్లప్పుడు ఋణపడి ఉంటానని దివ్యంగుడు కొంగర.సత్తయ్య కృతజ్ఞతలు తెలిపరు.కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పిట్టల.పాండు.మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల.కామేష్ రెడ్డి,మహేశ్వరం పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ కాడమోని. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు.

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది):





మహిళా శక్తి భవన నిర్మాణానికి కేటాయించే భూమిని శనివారం కలెక్టర్ పరిశీలించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా శక్తి భవన నిర్మాణానికి పట్టణ సమీపంలోని జాన్సన్ చౌరస్తా ఐటిఐ కళాశాల వెనుక భాగంలో గల సర్వే నెంబర్145/2 లో ఒక ఎకరం భూమి కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. మహిళాశక్తి భవన నిర్మాణానికి ప్రభుత్వం 5 కోట్ల రూపాయలు కేటాయించిందని తెలిపారు,ఈ కార్యక్రమంలో ,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ ఈఈ నర్సింలు, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు , తదితరులు పాల్గొన్నారు.



## డోక్రా గ్రూప్ స్వయం సహాక సంఘాల మహిళలకు వ్యాపార అవగాహన సదస్సు

మహిళలందరూ స్వయంకృషితో ముందుకు సాగాలి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 23 చిక్కిరి శ్రీకాంత్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో 23 నవంబర్ 2024 శనివారం రోజున మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో బీసీ కమ్యూనిటీ హాల్ లో నాబార్డ్ వారి సహకారంతో సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ఉచిత శిక్షణ శిబిరంలో భాగంగా 14వ రోజు వ్యాపార అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గడ్డం సుదర్శన్ విచ్చేయడం జరిగింది మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు ఉపాధి ఎలా పొందాలి తాము నేర్చుకున్న విద్యను ఎలా వినియోగించుకోవాలి కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ శిక్షణ పొందిన తర్వాత వారు ఎలా వ్యాపారం నిర్మించుకోవాలి వ్యాపారంలో మెలకువలు దాని గురించి తమ సొంత కృషితో ఎలా సంపాదించుకోవాలి దానిపై అవగాహన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ ఎకనామిక్ డెవలప్మెంట్ రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ షేక్ హాజీ బాబా మహేశ్వరం గ్రామం మాజీ ఎంపిటిసి సభ్యురాలు బంగరిగల్ల పేమలత లాజర్. ట్రైనింగ్ టీచర్ సబిత. స్వయం సహాక సంఘాల మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా జరుపుకున్నారు.

## లింగాయపల్లి గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వే

ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ నవంబర్ 23



మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని లింగాయపల్లి గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వేలో మహబూబ్ నగర్ జిల్లా బిసి విద్యార్థి సంఘం అధ్యక్షులు దోమ వెంకటేష్. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్. మాజీ సర్పంచ్ దోమ వెంకటయ్య. వెంకట్ రాములు . దోమ వెంకటయ్య. తదితరులు పాల్గొన్నారు

## రామ్ నామ్ సమాజ్ వారితో శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 23 చిక్కిరి శ్రీకాంత్





హైదరాబాద్ శిల్పారామంలో రెండు రోజులుగా జరుగుతున్నటువంటి లోక్ మంతన్ కార్యక్రమంలో భాగంగా దేశ నలుమూలల నుండి విచ్చేసిన విభిన్న ప్రజల సంస్కృతి సాంప్రదాయాలు, కట్టుబొట్టు చాలా ఆకట్టుకుంటున్నాయి ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ రామ్ నామ్ సమాజ్ తో కలిసి వారి యొక్క ఆచార సంప్రదాయాలను అడిగి తెలుసుకున్నారు. రామ్ నామ్ సమాజ్ వారు తమ ఒళ్లంతా రామ నామం తో పచ్చబొట్టు వేయించుకోవడం తరతరాలుగా వస్తున్న సాంప్రదాయమని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ రామ్ నామ్ సమాజ శ్రీరామచంద్రుని అపారమైన భక్తులని వీరు చతిస్గడ్ ప్రాంతంలో నివసిస్తారని మాంసాహారం మరియు మద్యపానం సేవించకుండా నిష్టగా ఉంటారని వారితో కలవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు రవినూతల శశిధర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్, సంగ్ పరివార్ నాయకులు, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## సేవకు మారుపేరు రాచకొండ శ్రీనివాస్




వాసవి క్లబ్ ప్రెసిడెంట్ చల్లా లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా రాచకొండ శ్రీనివాస్ దంపతుల పెళ్లిరోజు వేడుకలు ముఖ్య అతిధిగా హాజరైన వాసవి క్లబ్ 104 ఎ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాచర్ల కమలాకర్ ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్23) సూర్యాపేట:

వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ గా గత సంవత్సరం విశేషమైన సేవలను అందించి, ఈ సంవత్సరం ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గా ప్రతి కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాస్ స్వామి పాల్గొని సేవలను అందించారని, రాచకొండ శ్రీనివాస్ సేవలకు మారుపేరని, వారికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు లభించాలని వాసవి క్లబ్ 104ఎ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాచర్ల కమలాకర్ అన్నారు. రాచకొండ శ్రీనివాస్ స్వామి దంపతుల 23వ పెళ్లి రోజు వాసవి క్లబ్ ప్రెసిడెంట్ చల్లా లక్ష్మయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో వాసవి క్లబ్ ఆర్ సిలు, ఐపిసిలు పాల్గొని ఫ్రూట్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాచర్ల కమలాకర్ మాట్లాడుతూ డిస్ట్రిక్ట్ 104 ఎ సేవా కార్యక్రమాలలో అగ్రగామిగా నిలిచి, నవరత్నాలు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన వాసవి క్లబ్ పిఎస్ టిలు, జెడ్ సిలు, ఆర్ సిలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ ట్రెజరర్ కలకోట లక్ష్మయ్య, ఐపిసిలు గుండా శ్రీధర్, బిక్కుమళ్ల కృష్ణ,మిట్టపల్లి రమేష్, మిర్యాల సుధాకర్, జూలకంటి నాగరాజు, తెరటపల్లి సతీష్, దాచేపల్లి సత్యనారాయణ, తల్లాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్ అయిన సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్

ఈనెల 27న కార్మికుల ఖాతాల్లో జమ ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) నవంబర్ 23 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సింగరేణి కాలరీస్ సింగరేణి సంస్థలో 2023- 24 ఆర్థిక సంవత్సరంలో మరియు ఏప్రిల్ 1, 2024 నుంచి అక్టోబరు 24, 2024 మధ్యలో పనిచేసి రిటైర్ అయిన కార్మికులకు సంబంధించిన పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డు స్కీమ్( దీపావళి బోనస్) సొమ్మును విడుదల చేస్తున్నామని, ఈనెల 27వ తేదీన వారి ఖాతాల్లో బోనస్ సొమ్ము జమ అవుతుందని సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ శనివారం తెలియజేశారు రిటైర్ అయిన 2,754 మంది కార్మికులకు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి గరిష్టంగా 93, 750 రూపాయలు చొప్పున మొత్తం 18 కోట్ల 27 లక్షల రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు. 2024 నవంబర్ 27 బుధవారం న రిటైర్డు కార్మికుల ఖాతాల్లో జమ చేయడానికి తగు ఏర్పాట్లు చేయాలని ఆయన ఆర్థిక,సిబ్బంది వ్యవహారాల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.



## అక్రమ అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరు

మున్సిపల్ కౌన్సిలర్ గాజుల భాస్కర్ ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్




దళిత బంధు రెండో విడత అకౌంటులను ఫ్రీజింగ్ చేయమని కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లా కలెక్టర్ సర్క్యులర్ ఇవ్వడం జరిగింది దీనిని హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా బహిర్గతం చేయడం జరిగింది. ఇన్ని రోజులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే దళిత బంధు నిధులను ఆపిందని వారి అకౌంట్ ని ఫ్రీజింగ్ లో పెట్టిందని ఎమ్మెల్యే గారి మీద నిందలు వేసి అబద్దాలను ప్రచారం చేశారని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం లో ఫ్రీజింగ్ చేసిందని ఈ సర్క్యులర్ తో తెలిసిందని ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఈ విషయాన్ని దళిత సోదర సోదరీమణులు గమనించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రణవ్ బాబు ప్రతి ఊరిలో రెండో విడత దళిత బంధు విషయంలో దళిత సోదరులు నిలదీసి అడగాలని కౌన్సిలర్ గాజుల భాస్కర్ పిలుపునివ్వడం జరిగింది. దీనిలో భాగంగా ఉదయం ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది అరెస్టులతో దళితులను ఆపలేరు రెండో విడత దళిత బంధు విడుదల చేసే వరకు ఎన్ని కేసులు పెట్టినా ప్రజాప్రతినిధిగా పోరాటం చేస్తూనే ఉంటామని తెలియజేయడం జరిగింది ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు దళిత బంధు రెండో విడత నిధుల గురించి జిల్లా మంత్రి తో మాట్లాడి అకౌంట్ ఫ్రీజింగ్ ఎత్తివేసి నిధులను విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని లేదంటే రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో దళితులు కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్తారని హెచ్చరించడం జరిగింది.

# నూతన గ్రామపంచాయతీ ఎక్కడ

సింగిల్ విండో డైరెక్టర్లు ముస్కు శ్రీనివాస్, ముస్కు తిరుపతి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు


ప్రజా గొంతుక ప్రతినిధి// కాల్వ శ్రీరాంపూర్



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఉషన్నపల్లి ని నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ నాయకులు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చారని అధికారంలోకి రాగానే నెల రోజుల్లో నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేస్తామని ప్రజల మధ్య ప్రమాణం చేసిన నాయకులు ఉన్నారా ఉంటే గ్రామపంచాయతీని పట్టించుకోవడం మానేశారని సొసైటీ డైరెక్టర్లు ముస్కు శ్రీనివాస్, ముస్కు తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులు గ్రామపంచాయతీని ఎందుకు ఏర్పాటు చేయడం లేదని అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పెద్దపల్లిలో జరిగిన సమావేశంలో నూతన గ్రామపంచాయతీగా ఉషన్నపల్లె ను ఏర్పాటు చేస్తామని కేటీఆర్ ప్రకటించాడని బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ ఏర్పాటు అయ్యేదని కాంగ్రెస్ కు ఓటేసి బాధపడవలసిన దుస్థితి ప్రజలకు వచ్చిందని శాసనసభ ఎన్నికల సమయంలో అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి మాట్లాడుతూ కేటీఆర్ తలుచుకుంటే ఒకే ఒక్క రోజులో నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేయొచ్చని కాంగ్రెస్ నాయకులు ఎద్దేవా చేశారని మరి ఇప్పుడు ఉన్న ప్రభుత్వం మీదే కదా మీరు కొత్త గ్రామపంచాయతీ చేయొచ్చు కదా మరి మీరు ఎందుకు చేయట్లేదు అని ప్రభుత్వాన్ని నిలదీశారు ఉషన్నపల్లెను కొత్త గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలన్నదే గ్రామ ప్రజల అందరి కోరిక అని సోషల్ మీడియాలో గ్రామపంచాయతీ ఏర్పాటవుతుందని చెప్తున్నారు తప్ప అది ఆచరణలో లేదని ఎక్కడ కూడా కొత్త గ్రామపంచాయతీ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రభుత్వ అధికారులు ఎక్కడ కూడా ప్రకటన చేయలేదని కొత్త గ్రామపంచాయతీ ఏర్పాటు చేయకపోతే కాంగ్రెస్ నాయకులను ఊర్లో తిరగనివ్వమని ఎలాంటి ఎన్నికలైన గ్రామ ప్రజలంతా కలిసి ఉమ్మడిగా బహిష్కరిస్తామని ఒక్క ఓటు కూడా వేయమని చెప్పారు ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు ఆలోచించి త్వరగా గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని లేని పక్షంలో రాస్తారోకోలు ధర్నాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బీఎస్పీ భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులుగా కొండా చరణ్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇన్స్టిట్యూట్ లో జరిగిన బీఎస్పీ భద్రాచలం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యర్రా కామేష్ సమక్షంలో పార్టీ జిల్లా ఇంచార్జ్ తడికల శివ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు కొండా చరణ్ నీ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షునిగా నియమించడం జరిగింది. ఈ ఎన్నికను ఉద్దేశించి కొండా చరణ్ మాట్లాడుతూ అనగారిన వర్గాలైన బహుజనులకు రాజ్యాధికారం కావాలని కృషి చేస్తున్న బీఎస్పీ పార్టీలో చేరడం నా బాధ్యతగా భావిస్తున్నాను, పనిచేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను, మహనీయుల బాటలో నీలి జెండా నీడలో ఎటువంటి తడబాటు లేకుండా బెహన్ జీ మాయావతి నాయకత్వంలో బహుజన సిద్ధాంతాన్ని నా శక్తి మేరకు ముందుకు తీసుకువెళ్తానని అన్నారు. సమాజంలో నెలకొన్న అసమాన తలను తొలగించడం అన్ని వర్గాల ప్రజలకు రాజకీయ ఆర్థిక సామాజిక పరంగా సమానత్వాన్ని కల్పించడం కేవలం ఒక్క బీఎస్పీ పార్టీకే సాధ్యమవుతుందని అన్నారు .రాజ్యాధికారం సాధించినప్పుడే అణగారిన వర్గాల బ్రతుకుల్లో మార్పు వస్తుందని అన్నారు.అనగారిని వర్గాలకు అధికారం అందకుండా రానివ్వకుండా కుట్రలు జరుగుతున్నాయని ఈ కుట్రని సమర్థవంతంగా బహుజన సమాజం ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని అన్నారు రాజ్యాధికార సాధన కోసం బహుజనులు ఐక్యం కావాలసిన అవసరం ఉందని, బి.ఎస్.పి ఆధ్వర్యంలో బహుజన రాజ్యాధికారం కోసం జరుగుతున్న ఉద్యమానికి ప్రజలు ప్రజాస్వామికవాదులు మేధావులు విద్యార్థి యువత సహకరించలని భాగస్వామ్యుల అవ్వాలి పిలుపునిచ్చారు.

# ఖబడ్దార్ కౌశిక్ రెడ్డి...ప్రణవ్.

- దళితులను మోసం చేసిందే బిఆర్ఎస్ పార్టీ.- దళిత బంధు ఆగిపోవడానికి కారణం కౌశిక్ రెడ్డి,బీఆర్ఎస్.
- అడ్డుకోవడం కాదు కాంగ్రెస్ పార్టీనీ ఆదరిస్తున్నారు. ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



దళిత బంధు విషయంలో పూటకో మాట మాట్లాడే కౌశిక్ రెడ్డి ముందు తాను సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తున్న ఉత్తరువు కాపీనీ చదవమని హితవు పలికారు,కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాల్లో తిరగనియ్యడం కాదు ఆదరిస్తున్నారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.వీణవంక మండలం బొంతుపల్లి గ్రామములో ఆయన మీడియాతో మాట్లాడుతూ చదువురాని వ్యక్తి చేసే పనులు అన్ని ఇలాగే ఉంటాయని ఎమ్మెల్యే చెప్తున్నట్టుగా ఆ లెటర్లో దళిత బంధు ఇవ్వమని,ఆపమని ఎక్కడాలేదని అందుకు సంబంధించిన డబ్బులకు వడ్డీ పడే విషయంలో సైబర్ క్రైమ్ నేరగాళ్లు దోచుకునే అవకాశం ఉన్నందున అలాంటి సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఉండేందుకు ప్రభుత్వం అకౌంట్ లను వెరీఫై చేసి స్టేటస్ కో మెయింటెన్ చేయమని మాత్రమే చెప్పారని తెలిపారు.రాజకీయ పబ్బం గడుపుకోవడానికి జూన్ లో వచ్చిన లెటర్ ను ఇప్పుడు వైరల్ చేస్తూ దళితులను తప్పుదోవ పట్టిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులను కాదు ముందు కౌశిక్ రెడ్డిని హుజురాబాద్ నుంచి బహిష్కరించాలని,అసలు హుజరాబాద్ లో దళిత బంధు ఆగిపోవడానికి ప్రధానకారణం కౌశిక్ రెడ్డి అని మరోసారి తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇవ్వనందుకు,దళితబంధు ఇవ్వనందుకు,కొత్త రేషన్ కార్డులు ఇవ్వనందుకు,దళితులకు మూడెకరాల భూమి ఇవ్వనందుకు,నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వనందుకు గ్రామాల్లో తిరగనియ్యద్దని అన్నారు.ప్రజల విశ్వాసాన్ని కోల్పోయి అధికారం పోయి,పార్లమెంట్ ఎన్నికల్లో గుండుసున్న వచ్చినా మారడం లేదని అన్నారు.మరొకసారి కాంగ్రెస్ పార్టీ నాయకులపై,కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోబమని హెచ్చరించారు.

# ఆత్మవిశ్వాసంతో, క్రమశిక్షణతో ఇష్టపడి చదివితే ఎంచుకున్న లక్ష్యాలను సాధించుకోవచ్చు సబ్ ఇన్స్పెక్టర్- ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ: నవంబర్ :23





నల్గొండ పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల బాలికల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యా సంస్థల సంఘం లో నల్గొండ వన్ టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, మహిళల భద్రతపై విద్యార్థినులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ శంకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మన గురించి మనం తెలుసుకుంటూ, నేర్చుకుంటూ ముందుకు వెళ్లాలని అలాగే కుటుంబానికి, సమాజానికి మన వంతు బాధ్యతగా ఉపయోగపడాలని, అది కేవలం క్రమశిక్షణతో, ఆత్మవిశ్వాసంతో కష్టపడి చదువుకుంటూ ఎంచుకున్న లక్ష్యాలని నెరవేర్చుకోవాలని ఆకాంక్షించారు. అలాగే షీ టీమ్స్ ఎల్లప్పుడూ మహిళల భద్రత కోసం పనిచేస్తుందని, ప్రతి ఒక్క విద్యార్థిని ఏదేని వేధింపుల పట్ల భయపడాల్సిన అవసరం లేదని, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదు చేసిన వివరాలను రహస్యంగా ఉంచుతారని తెలియజేయడం జరిగింది.అదే విధంగా లైంగిక వేధింపుల పట్ల మహిళలకు ఉండే చట్టాల పట్ల ప్రతి ఒక్కరు అవగహన పెంచుకోవాలని, సోషల్ మీడియాను మితిమీరి వాడడం ద్వారా ఇబ్బందులకు గురవుతారని వీలైనంతవరకు సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని సూచించారు.మన పరిసరాల్లో ఏ విధమైన అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న, మీకు ఆపద అని ఎప్పుడు అనిపించిన వెంటనే 100 నెంబర్కు ఫోన్ చేసి సమాచారం అందజేయాలి. సైబర్ నేరాలకు సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేయాలని సూచించారు.

సోషల్ మీడియా పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, చాలా చక్కగా పిల్లలకు వివరించారు. ఈ పాఠశాలలో జరిగిన ప్రోగ్రాం కి ప్రధానోపాధ్యాయురాలు సంధ్య, ఎస్ఐ శంకర్ సిబ్బంది కృష్ణ. కృష్ణ రెడ్డి మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నేటికీ అమలుకాని ఆరు గ్యారంటీలు

కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలి

సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



కెసిఆర్ దుర్మార్గపు పాలనతోనే ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని ఆయన వేసుకున్న చెప్పులే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసుకున్నాడని అమలు కాని వాగ్దానాలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. శనివారం సిపిఐ (ఎం) పార్టీ దుమ్ముగూడెం మండల 9వ మహాసభ సిపిఐ (ఎం) అగ్రనేత అమరజీవి సీతారాం ఏచూరి నగర్, సవలం వీరస్వామి ప్రాంగణంలో జరిగింది. ముందుగా పార్టీ జెండాను సిపిఐ (ఎం) పార్టీ సీనియర్ సభ్యురాలు , దుమ్ముగూడెం మాజీ ఎంపీటీసీ మచ్చా కృష్ణకుమారి ఎగుర వేశారు. అనంతరం అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. అనంతరం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, కొర్స చిలకమ్మ అధ్యక్షతన మండల మహాసభ జరిగింది. ముందుగా కార్యదర్శి నివేదికను మండల కార్యదర్శి కారం పుల్లయ్య చదివి వినిపించారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ కమ్యూనిస్టులు కార్మికులు, కర్షకులు, రైతు కూలీల హక్కుల కోసమే నిరంతరం పోరాటాలు నిర్వహిస్తారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలతో ప్రజలు మోసపోయారన్నారు. ప్రతి మహిళను లక్షాధికారి చేస్తామని, ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 2 లక్షల 50 వేల రూపాయలు లబ్ధి చేకూరుతుందని తెలంగాణ ఆడబిడ్డలను మోసం చేసిందన్నారు. ఎటువంటి షరతులు లేకుండా మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు 2 వేల 500 రూపాయలు ఇస్తామని, చేయూత పథకం ద్వారా 4 వేల రూపాయలు అందజేస్తామని ఆనాడు కాంగ్రెస్ నాయకులు మెడలో బోర్డులు వేసి తిరిగారని విమర్శించారు. ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పేరుతో డొక్కు బస్సులను డీలక్స్ బస్సులు గా మార్చి తిప్పుతున్నారని దీనివలన మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేయాలంటే అనేక ఒత్తిళ్లకు గురవుతున్నారని బస్సులు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అసంఘటిత కార్మికుల కోసం పోరాడి తెచ్చుకున్న చట్టానికి సైతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తూట్లు పొడిచిందన్నారు. ఫార్మాసిటీ ఏర్పాటు కోసం లగచర్ల ప్రాంతంలో పేదల భూములను గుంజుకోవడం దుర్మార్గపు చర్య అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికులు కర్షకుల కోసం వ్యతిరేక చట్టాలు తీసుకువస్తుందన్నారు. ఆనాడు యూపీఏ వన్ ప్రభుత్వంలో ఎంపీగా ఉన్న మీడియం బాబురావు అటవీ హక్కుల చట్టాన్ని 2005 లో తీసుకురావడం జరిగింది అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అటవీ పరిరక్షణ పేరుతో కొత్త చట్టాన్ని తీసుకువచ్చి అటవీ హక్కుల చట్టానికి తూట్లు పొడిచిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల విచిత్రమైన ప్రచారం చేసుకుంటున్నాడని దేవుడు పంపించిన దూతగా తాను ఇక్కడికి వచ్చానని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కమ్యూనిస్టులు ఎప్పుడు పేదల కోసం నిబద్ధతతో పని చేయాలన్నారు. ఈ మహాసభలో సిపిఐ (ఎం )పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవి కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, కొలగాని బ్రహ్మచారి, రేపాక శ్రీనివాస్, కారం పుల్లయ్య, భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, నాయకులు మర్మం చంద్రయ్య, యలమంచి శ్రీనుబాబు, కొడాలి లోకేష్ బాబు, వాగే ఖాదర్ బాబు, బొల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు సిరిగుండంలో సమగ్ర కుటుంబ సర్వే జరిపిన అధికారులు.

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం :



దుమ్ముగూడెం మండలం నారాయణరావుపేట గ్రామపంచాయతీ పరిధిలో గల వలస ఆదివాసి గ్రామమైన సిరిగుండం గ్రామంలో ఎట్టకేలకు సర్వే అధికారులు కుటుంబ సమగ్ర సర్వే శనివారం చేపట్టారు. వలస ఆదివాసి గ్రామం సిరిగుండం ఛాయాచిత్రం ఆధారంగా తెలంగాణలో లేదని సర్వే అధికారులు కుటుంబ సమగ్ర సర్వే చేయడానికి నిరాకరించారు. దీంతో అమాయక ఆదివాసి గిరిజనులైన ఆ గ్రామస్తులు ఆందోళన చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆదివాసి గిరిజన సంఘం నాయకులు ఆ గ్రామాన్ని సందర్శించి ఆ ప్రజలతో మాట్లాడి 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసుకుని ఆ గ్రామంలో నివసిస్తున్న ఆదివాసి ప్రజల నుండి ఆధారాలను సేకరించారు ఆధార్ కార్డులు రేషన్ కార్డులు గ్రామీణ ఉపాధి పథకం కార్డులు, అంగన్వాడి ద్వారా అందుతున్న పౌష్టికాహారం, తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గ్రామానికి అందుతున్న వైద్య సేవలు, తెలంగాణ అటవీ శాఖ అధికారులు ఆ గ్రామం సుమారుగా రెండు కిలోమీటర్లు దూరంలో ఏర్పాటుచేసిన తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు దిమ్మలు, కందకాలు తదితర ఆధారాలతో పాటు ఇటీవలే ఓ పోడు భూమి కేసులు ఆ గ్రామస్తులపై తెలంగాణ అటవీ శాఖ అధికారులు నమోదు చేసిన కేసు పత్రాలు ఆక్రమణకు గురైన అటవీ భూమి తాలూకు ఛాయాచిత్ర పత్రాలు సేకరించి కోటేశ్వరరావు సిరిగుండం ఆదివాసి ప్రజలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, భద్రాచలం ఐటీడీఏ పీవో, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్ల%శీ% వెంకటరావు లకు దరఖాస్తు చేసి మా గ్రామంలో కుటుంబ సమగ్ర సర్వే చేపట్టాలని వేడుకున్నారు. సిరిగుండం గ్రామస్తుల వద్ద గల ఆధారాలను పరిశీలించిన అధికారులు సిరిగుండం గ్రామాన్ని కూడా సమగ్ర సర్వే జరపాలని కింది స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో నారాయణరావుపేట గ్రామపంచాయతీ కార్యదర్శి ఆ గ్రామానికి వెళ్లి సిరిగుండం గ్రామాన్ని కూడా సమగ్ర సర్వే జరుగుతామని గ్రామస్తులకు తెలిపారు. దీంతో శనివారం సమగ్ర కుటుంబ సర్వే జరిపే అధికారులు ఆ గ్రామంలో సందర్శించి కుటుంబాల వివరాలు సేకరించి సర్వే జరిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసి గిరిజన సంఘం నాయకులు సరియం కోటేశ్వరరావు గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామస్తుల పోరాటం ఫలించిందని గత 30 సంవత్సరాల క్రితం నుండి సిరిగుండం గ్రామాన్ని ఏర్పాటు చేసుకున్న ఆదివాసీలను సిరిగుండం గ్రామాన్ని సర్వే చేయమని నిరాకరించడం బాధాకర విషయమని సమగ్ర ఆధారాలతో జిల్లా ఉన్నతాధికారులకు విన్నవించడంతో ఆధారాలు పరిశీలించిన అధికారులు సర్వే జరపడానికి అనుమతి తెలపడం శుభపరిణామమని జిల్లా కలెక్టర్ ఐ టి డి ఏ పి ఓ భద్రాచలం శాసనసభ్యులకు సిరిగుండం ఆదివాసి ప్రజల తరపున ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మడకం నందా, సవలం పుల్లయ్య, మడకం రమేష్, రవ్వ బీమయ్య, ఉయిక రాజు తాటి జోగయ్య లు పాల్గొన్నారు.

# రైతులకు పకృతి వ్యవసాయం పై అవగాహన రైతు సదస్సు...

ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి )నవంబర్ 23 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



( కొత్తగూడెం )కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పద్ధతులపై రైతు సదస్సు శనివారం నిర్వహించారు ఈ సదస్సుకు దక్షిణ భారతదేశ ఏటి ఏ ఆర్ ఐ జోన్ 10 డైరెక్టర్ డాక్టర్ షేక్ మీరా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పకృతి వ్యవసాయం వైపు మల్లాలని ఎరువులు పురుగుమందుల వాడకం తగ్గించి గోమూత్రం జీవామృతం ఘనజీవామృతం బీజామృతం వేప నూనె లాంటి వాటిని పంటలు పండించుకోవాలని సూచించారు అలాగే కృషి విజ్ఞాన కేంద్రం యొక్క నర్సరీలను వారి అనుభవాన్ని జిల్లా రైతులు సద్వినియోగపరచుకోవాలని రైతులను కోరారు అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు గౌరవ అతిథిగా పాల్గొన్నారు రసాయనాలను ఎరువులను తగ్గించే ప్రకృతి వ్యవసాయం చేయాలని కోరారు తెలంగాణ సమన్వయ విస్తరణ సంచాలకులు డాక్టర్ ఆర్ ఉమా రెడ్డి గారు మాట్లాడుతూ రైతులు రకాల వైపు ముగ్గు చూపకుండా దిగుబడి పెంపొందించేందుకు కృషి చేయాలని ఉన్నారు ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ వి లక్ష్మీనారాయణమ్మ శాస్త్రవేత్తలు డాక్టర్ నవీన్ కుమార్ డాక్టర్ శ్రీనివాస్ బి శివ సిబ్బంది మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు

# దుండగులను కఠినంగా శిక్షించాలి

తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్
శివాలయంలో శివలింగం అదృశంపై స్పందన
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 23



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ వివేకానంద కాలనీలో ఉన్న పురాతన శివాలయంలో శివలింగం అదృశ్యం పై పోలీసులు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి.శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శివాలయంలో శివలింగం మాయం పట్ల విచారం వ్యక్తం చేశారు. దుండగులు ఎవరైనా సరే చట్ట ప్రకారం కఠినంగా శిక్షపడేలా పోలీసులు చూడాలని కోరారు. మతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఎవరు ప్రయత్నించిన ప్రభుత్వం ఉపేక్షించకూడదని ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో గంగా జమున తహజిబ్ లా అన్ని వర్గాలు కలిసిమెలిసి జీవిస్తున్నాయని, అయితే వర్గాల మధ్య చిచ్చుపెట్టే కుట్ర చేస్తుండడం క్షమించడానికి నేరమని పేర్కొన్నారు. ఈ ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి దుండగులను పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు..

# మాదిగలఆత్మీయ సమ్మేళనం ర్యాలీలో పాల్గొన్న

చేకూరి గణేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



నల్లగొండ జిల్లా కేంద్రంలో ఆగస్టు ఒకటో తేదీన ఎస్సీ రిజర్వేషన్లను అమలు చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని మాదిగ మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనాన్ని ఎన్ జీ కాలేజ్ గ్రౌండ్ లో పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముందుగా క్లాక్ టవర్ సెంటర్ నుండి సభా ప్రాంగణం ఎన్జీ కాలేజీ వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఎమ్మెల్యే మందుల సామెల్, కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు మోత్కుపల్లి నరసింహులు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ, నాయకులు చింత లక్ష్మణ్, పల్లెర్ల సుధాకర్, బోడ శంకర్, బోడ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు. బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న ఆధ్వర్యంలో ఆటపాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

# వర్కింగ్ జర్నలిస్టులు 2024-2025 లైఫ్ సర్టిఫికెట్లు వరంగల్ జిల్లా పౌరసంబంధాల కార్యాలయంలో అందజేయాలి

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమ నిధి నుండి మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన లబ్దిదారులకు ప్రతి నెల రూ.3000/-ల చొప్పున పెన్షన్ను మీడియా అకాడమి ద్వారా అందించడం జరుగుతున్నది.కావున వరంగల్ జిల్లాలోని జర్నలిస్టుల కుటుంబాలు ఈ సంవత్సరం 2024-2025 కు సంబంధించిన లైఫ్ సర్టిఫికేట్లను వరంగల్ జిల్లా పౌరసంబంధాల కార్యాలయంలో తేది.27.11.2024 లోపు అందజేయాలన్నారు ఈ అవకాశాన్ని వర్కింగ్ జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మెంబర్ గ్యాదే నవీన్(ప్రజా గొంతుక న్యూస్ వరంగల్ రిపోర్టర్)కోరారు

# జర్నలిస్ట్ కు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెల్పిన కార్పొరేటర్



కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సీనియర్ జర్నలిస్ట్ సుగ్రీవుడు-సుజాత ల 15వ వివాహవార్షికోత్సవం సందర్భంగా స్థానిక గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి గాజులరామారం పోచమ్మ బస్తిలో వారి నివాసం వద్ద వారిని కలిసి శాలువాతో సన్మానించి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీజేపీ నాయకులు, డివిజన్ నాయకులు, వివిధ పత్రికల జర్నలిస్టు తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను అందజేస్త. ప్రణవ్

మన ఊరు-మన కాంగ్రెస్ కార్యక్రమానికి శ్రీకారం
- గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి.
- సమగ్ర కులగణన సర్వేను ప్రజలందరు ఉపయోగించుకోవాలి.
- సీఎంఆర్ఎఫ్ చెక్కులు నేరుగా లబ్ధిదారుల ఇంటికి పంపిణీ.

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



గ్రామ సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని దాంట్లో భాగంగానే మన ఊరు-మన కాంగ్రెస్ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళు న్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం రోజున వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో తొమ్మిది లక్షల 20వేల విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు.పేద ప్రజలకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,మన ఊరు మన కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలకు,ప్రజలకు భరోసానిస్తూ గ్రామంలోని ప్రధాన సమస్యలను తెలుసుకుంటూ ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.అలాగే సమగ్ర కులగనన ద్వారా రాబోయే కాలంలో ప్రజలకు మరిన్ని మంచి కార్యక్రమాలు తీసుకురావడానికి ఉపయోగపడుతుందని,ఈ సర్వే పట్ల అవగాహన లేని వ్యక్తులు సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని దీనిపై ఎలాంటి ఆందోళన చెదవలసిన అవసరం లేదని అన్నారు.వీణవంక మండలానికి సంబందించి ఇప్పటికే 78 లక్షల అభివృద్ధి నిధులు మంజూరుచేశామని,దానికి సంబందించి ప్రొసీడింగ్స్ కూడా వచ్చాయని రాబోయే కాలంలో మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిపిఐ (ఎం ) పార్టీ మండల కార్యదర్శిగా కారం పుల్లయ్య

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



సిపిఐ (ఎం) పార్టీ దుమ్ముగూడెం మండల కార్యదర్శిగా కారం పుల్లయ్య రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం సిపిఐ (ఎం) పార్టీ దుమ్ముగూడెం మండల తొమ్మిదవ మహాసభ పార్టీ అగ్రనేత అమరజీవి సీతారాం ఏచూరి నగర్, సవలం వీరస్వామి ప్రాంగణంలో ఉత్సాహభరితంగా సాగింది. ప్రతి మూడు సంవత్సరాల ఒకసారి మండల మహాసభ నిర్వహించి సభ్యుల ఆమోదంతో మండల కార్యదర్శి తో పాటు కార్యవర్గ సభ్యులను మండల కమిటీని ఎన్నుకుంటారు. 2021 నవంబర్ 22వ తేదీన ములకపాడు పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఎనిమిదవ మండల మహాసభలో కారం పుల్లయ్య మొదటిసారి పార్టీ మండల కార్యదర్శిగా ఎన్నికయ్యారు. తిరిగి తొమ్మిదవ మండల మహాసభలో రెండవసారి కార్యదర్శిగా ఎన్నికయ్యారు. కార్యదర్శి వర్గ సభ్యులుగా యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, కొర్స చిలకమ్మ, కొడాలి లోకేష్ బాబు, వాగే ఖాదర్ బాబు, లమంచి శ్రీనివాసరావు, బొల్లి సత్యనారాయణ, కొమరం చంటిల తో పాటు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకంతో రెండవసారి మండల కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిందని అన్నారు. మండలంలో ప్రజల పడుతున్న ఇబ్బందులను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజా పోరాటాలను చేపడతామన్నారు. మండల కార్యదర్శి వర్గ సభ్యులు మండల కమిటీ సభ్యుల సహకారంతో పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తానన్నారు.

# విహారయాత్రలో పాల్గొన్న కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:షేక్ షాకీర్: హాలియా: నవంబర్: 23



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీలోని స్థానిక కృష్ణవేణి పాఠశాల విద్యార్థిని విద్యార్థుల కొరకై 22-11-2024 రోజున హైదరాబాద్ లోని అబ్దుల్లాపుర్ మెట్ నందు రాక్ స్పోర్ట్ అడ్వెంచర్ పార్క్ ను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు చాలా ఉల్లాసంగా సరదాగా గడిపారు మరియు కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# చిన్నారుల భక్తికి ఫిదా అయినా మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్



పెద్దపులి నాగారం గ్రామంలో చిన్నారుల భక్తిని మెచ్చుకున్న అయ్యప్ప స్వాములు
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 23 చిక్కిరి శ్రీకాంత్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో స్కూల్ విద్యార్థులు 6 గంటల వరకల స్నానాలు చేసుకొని రోజు గుడి సన్నిధిలో ఉండడంతో చూసి ఈరోజు వాళ్లను దగ్గరకు తీసుకుని గురుస్వామి అయినటువంటి శ్రీనివాస్ రెడ్డి మరియు మాజీ ఎంపీటీసీ మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్ చిన్నారుల భక్తిని మెచ్చుకోవడం జరిగింది ప్రతి తల్లిదండ్రులు కూడా ఈ విధంగా భక్తిశ్రద్ధలతో చిన్నారులను ఇప్పటి నుండే ప్రోత్సహించాలని కుండే వెంకటేష్ తెలియజేశారు

# సోమేశ్వర స్వామి క్షేత్రంలో ధ్వజస్తంభప్రతిష్టమహోత్సవం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 23 :






మెదక్ జిల్లా. శివంపేట మండలం, గూడూరు ( గుడి ఊరు )గ్రామంలో శివంపేట (మొట్టమొదటి సర్పంచ్ )అయినటువంటి కీర్తిశేషులు శాస్త్రుల అనంతరామ శర్మ జ్ఞాపకార్థం పురాతన సనాతన దేవాలయం అయినటువంటి శ్రీ మన్మహా గణాధిపతి సహిత పార్వతి శ్రీ సోమేశ్వర స్వామి క్షేత్రం ముందు శిలా ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు, ఆదివారం, సోమవారం రెండు రోజులపాటు కన్నుల పండుగా ఉత్సవ కార్యక్రమాలు ఉంటాయని ఆలయ పూజారుల బృందం తెలిపారు. మండలంలోని ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయగలరని కోరుచున్నారు.

# ఆత్మీయ సమ్మేళనానికి తరలి వెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



నల్లగొండలో నిర్వహించే మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి గుర్రంపోడు మండల ఎంఆర్పిఎస్ నాయకులు భారీగా శనివారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేడి వెంకన్న ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేని యాదయ్య మాదిగ ఆధ్వర్యంలో తరలి వెళ్లారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ సాధించుటకు మాదిగ మాదిగ ఉపకులాల ధర్మబద్ధమైన వాటికై జరుగుతున్న మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి సంపూర్ణంగా తరలి వెళ్తున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు తరి వెంకటయ్య మాదిగ ,మామిడి లింగయ్య మాదిగ, శివర్ల శేఖర్ మాదిగ ,బొడ్డు కిరణ్ మాదిగ, మామిడి పెద్దులు, మామిడి వినోద్ కుమార్ బొంగరాల శీను తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థిని విద్యార్థులను అభినందించిన సబితా ఇంద్రారెడ్డి



ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 23 చిక్కిరి. శ్రీకాంత్

మహేశ్వరం నియోజకవర్గంలోని అల్మాస్ గుడాలో ఉన్నటువంటి సంకల్ప్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల యాజమాన్యం ఈరోజు మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది.సంకల్ప్ కళాశాల సాధించిన రాష్ట్ర స్థాయి ఫలితాలతో పాటు కళాశాలలో నిత్యం జరిగేటువంటి యోగా మరియు ధ్యానం వంటి కార్యక్రమాల గురించికి వివరించడం జరిగింది. సబితమ్మ విద్యార్థిని విద్యార్థులకు నేర్పుతున్న వాల్యూ ఎడ్యుకేషన్ మెచ్చుకుంటు విద్యార్థులతో చాలాసేపు ముచ్చటించి వారిని భవిష్యత్తులో మీరు ఎం సాధిస్తారని అడుగుతూ దిశానిర్దేశం చేయడం జరిగింది.సబితమ్మని పరిచేయం చేసుకునే సదవకాశం కల్పించిన కామేస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కళాశాల ప్రిన్సిపల్.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం డి.కృష్ణా రెడ్డి, ఈ .మాధుకర్ రెడ్డి,డి.పవన్ శ్రీకాంత్ రెడ్డి ,కె.రాజేందర్ రెడ్డి, ఈ .రవీందర్ రెడ్డి, వీరితో పాటు మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆర్కెల.కామేష్ రెడ్డి,ఏ. గీత, తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు

# హాస్టల్స్ పరిశుభ్రత ను పరిశీలించిన అధికారులు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పురపాలక పరిధిలోని లక్కారం గ్రామ పరిధిలోని ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహాన్ని భువనగిరి జిల్లా అధికారులు భువనగిరి డివిజన్ అధికారిణి డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ శిల్పిని, మండల వైద్యాధికారి డాక్టర్ కాటంరాజు, వైద్య సిబ్బందిలతో కలిసి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని వివరాలు అడిగి తెలుసుకొని మధ్యాహ్నం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కూరగాయలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. స్వచ్ఛమైన కూరగాయలను విద్యార్థులకు వండి వడ్డించాలని సూచించారు. విద్యార్థుల వసతి గదులను,వాష్ రూమ్స్, స్టోర్ రూమ్, వస్తువుల ఎక్స్పైరీ తేదీలను, తాగు నీటిని,మౌలిక వసతులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. హాస్టల్ కేర్ టేకర్ విద్యార్థుల పట్ల తీసుకుంటున్న శ్రద్ధను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు, తాగునీరు, ఆహారం, హాస్టల్ పరిశుభ్రత వంటి వాటి పై పరిశీలన చేసిన అధికారులు కేర్ టేకర్ మల్లికను అభినందించారు. అలాగే ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్నం విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని కూడా పరిశీలించారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు శుభ్రమైన ఆహారాన్ని అందించాలని ప్రిన్సిపాల్ అజారాయ్యకు సూచించారు. పాఠశాల చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలనుపాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులకు,హాస్టల్ కేర్ టేకర్ కు సూచించారు. అనంతరం విద్యార్థులకు మండల వైద్యాధికారి కాటమరాజ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య సేవలు అందించి అవసరమైన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తంగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కాటమరాజు,డాక్టర్ జయంత్,డాక్టర్ శివకుమార్, డాక్టర్ సౌజన్య, సూపర్వైజర్స్ సత్యనారాయణ, స్టాఫ్ నర్స్, ఫార్మాసిస్టులు, ఆశా సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర డీజీపీ చేతులమిదిగా

## రివార్డ్స్ అందుకున్న మహబూబాబాద్ జిల్లా పోలీస్ అధికారులు.

### అత్యధిక కన్విక్షన్ రేట్ గా మన మహబూబాబాద్ జిల్లా

### గంజాయి కేసు లో 11 కన్విక్షన్స్, 39 మందికి జైలు శిక్ష.



ప్రజాగొంతుక /మహబూబాబాద్ నవంబర్ / 23 తెలంగాణ రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో నిర్వహించిన రివార్డ్ మేళా లొ రాష్ట్రావ్యాప్తంగా గంజాయి కేసులలో ఎక్కువ కన్విక్షన్స్ మహబూబాబాద్ జిల్లా కు వచ్చినందుకు గాను గౌరవ తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ %ఖూా% చేతులమిదిగా రివార్డ్స్ అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ మాట్లాడుతూ.మహబూబాబాద్ జిల్లా లొ గంజాయి కేసులకు సంబంధించి ఎక్కువ కన్విక్షన్స్ రావడం అభినందనీయం అని అన్నారు.ఒక కేసులో దోషికి శిక్ష పడాలి అంటే కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ నుండి స్టేషన్ అధికారుల వరకు సాక్షులను ప్రవేశపెట్టడంలో, దర్యాప్తు చేయడంలో ఎంతో శ్రమపడాల్సి ఉంటుంది అన్నారు.గంజాయి కేసులలో కన్విక్షన్స్ రావడంలో ప్రతిభ కనపరిచిన సిబ్బంది అధికారులకు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ %ఖూా% అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ రూరల్ సీఐ సరవయ్య, మరిపెడ ఎస్.ఐ సతీష్, బయ్యారం ఎస్.ఐ తిరుపతి తెలంగాణ రాష్ట్ర డీజీపీ చేతులమిదిగా రివార్డ్స్ అందుకున్నారు.

# పొలం బాటలో విద్యుత్ అధికారులు ...




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి : ధర్మారం మండలం లో శనివారం విద్యుత్ అధికారులు పొలం బాట కార్యక్రమం నిర్వహించారు సూపరింటెండింగ్ ఇంజనీర్ కంకటి మాధవరావు వినియోగదారులతో మాట్లాడుతూ, గ్రామం లో విద్యుత్ సమస్యలు ఉన్నాయా అని రైతులతో మాట్లాడుతూ వివరాలు తెల్సుకున్నారు .రైతులు వారి పొలాల వద్ద స్టారర్లు, ఫ్యూజులు, స్టారర్ బాక్సులు నాణ్యతగా ఉండేలా చూసుకోవాలన్నారు, మోటర్ లకు కెపాసిటర్లు బిగించుకోవాలని సూచించారు విద్యుత్ పరంగా ఏమైనా సమస్యలుంటే విద్యుత్ సిబ్బందికి మరియు టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సమాచారం అందించాలని సూచించారు రైతులు లోవోల్టేజి సమస్య రాకుండా కెపాసిటర్లు బిగించుకోవాలని టిజిఎన్పిడిసిఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కంకటి మాధవరావు అన్నారు. కెపాసిటర్ మోటార్లకు ఉంటె మోటార్ మన్నికగా ఎక్కువ కలం పనిచేస్తాయని లో వోల్టాజి సమస్యలు కూడా ఉండవని తెలిపారు . వంగిన స్థంబాలు , లూస్ లైన్లు , పాడైన ఐరన్ స్తంబాలు , లో వోల్టాజ్ సమస్యలు ఉన్న సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్ కి గాని విద్యుత్ సిబ్బందికి గాని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సమాచారం అందించాలని సూచించారు. ఇప్పటి వరకు రచ్చపల్లి గ్రామం లో 127 స్తంభాలను లూస్ లైన్లను సరిచేయడం కోసం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు పొలాల చుట్టు అక్రమంగా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయవద్దని, తద్వారా రైతులు, పశువులు విద్యుత్ ప్రమాదాలకు గురికా కుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ కంకటి మాధవరావుతో పాటు పెద్దపల్లి డివిజనల్ ఇంజనీర్ దాసరి తిరుపతి,డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ బి. రవి, విజయ్ గోపాల్ సింగ్ ఏడిఈ , మహిపాల్ రెడ్డి ఏ ఈ, మరియు సెక్షన్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# వికలాంగులకు న్యాయపరమైన డిమాండ్ పెన్షన్ పెంచాలి.....

### భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఝ- డా"నాగం వర్షిత్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :నల్లగొండ: నవంబర్: 23నల్గొండ కలెక్టరెట్ వద్ద రిలే నిరాహార దీక్షలు. వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి పెరిక శ్రీనివాసులు ఆధ్వర్యంలో. ఆరవ రోజు ముగింపు దీక్షకు మునుగోడు నియోజకవర్గం లోని దివ్యాంగులు పాల్గొన్నారు.ఈ దీక్షను సంఘీభావం తెలుపుతూ అలాగే దీక్ష విరమణ చేసిన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ విరమింపజేశారు.

### పెబ్బేరు ఉమ్మడి మండల సోషల్ మీడియా వారియర్స్ ఆద్వర్యం లో

# ఘనంగా ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక పెబ్బేర్ పెబ్బేరు మండల కేంద్రంలోని సహారా ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ పెబ్బేరు మండల నాయకుల ఆధ్వర్యంలో %దీ=ూ% నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ గారి జన్మదినం పురస్కరించుకుని సోషల్ మీడియా వారియర్స్ బిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పెబ్బేరు మండల అధ్యక్షులు వనం రాములు యాదవ్,పెబ్బేరు పట్టణ అధ్యక్షులు వి దిలీప్ కుమార్ రెడ్డి, వనపర్తి సోషల్ మీడియా ఇంచార్జ్ సునీల్ వాల్మీకి,సోషల్ మీడియా పెబ్బేరు ఉమ్మడి మండల అధ్యక్షులు వడ్డె రమేష్ సోషల్ మీడియా వారియర్స్ పరమేశ్ నాయి, మూర్తి ,సిద్ధు ,రవీందర్, ఆనంద్,ప్రకాష్ , వేణు,సాయి ,రామన్ గౌడ్, రాకేష్,అశోక్ ,మహేష్ ,పర్వతాలు,గంగాధర్ , కురుమూర్తి ,కర్ణాకర్ ,కలీల్ , కురుమూర్తి , శ్రీధర్ ,ఉషాన్ ,హారీష్ మూర్తి ,మన్యం విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాస ఉసిరిక చెట్టు నీడన భోజనం శ్రేష్టం

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్ దేవదానవ సంగ్రామంలో కొన్ని అమృత బిందువులు పొరపాటున భూమ్మీద పడటంతో పుట్టిందే ఉసిరి. ఇది సకల మానవాళిని రక్షిస్తుంది. వృద్దాప్యాన్ని దరి చేరనివ్వని ఔషద మొక్కలలో మేటి ఉసిరి ఉసిరి చెట్టు అనేక ఔషధ గుణాలను కల్గిన వృక్షం మరియు దామోదరునికి (శ్రీహరికి) అత్యంత ప్రీతిపాత్రమైన వృక్షం. అందుకే ఈ కార్తీక మాసం నాల్గవ సోమవారం అనగా 25 -11- 2024 సాయంత్రము 7.00 గ,, లకు శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడి జమ్మికుంట ఆలయంలో ఉసిరిక చెట్టు నీడలో భోజనాలు కలవని.అందరూ హాజరై ఆ పార్వతీ పరమేశ్వరుల అనుగ్రహానికి పాత్రుల కాగలరని వనభోజనాలకు ఉసిరి చెట్టు నీడ శ్రేష్టం.అని అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు ఒక ప్రకటనలో కోరారు..



### 8 కోట్ల 46 లక్షల రూపాయల సన్న రకం వడ్ల

# బోనస్ సోమ్ము రైతుల ఖాతాలలో జమ...

### 48 గంటల వ్యవధిలో రైతులకు ధాన్యం డబ్బులు అందిస్తున్నాం

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :పెద్దపల్లి జిల్లాలో సన్న రకం వడ్ల కు బోనస్ కింద ఇప్పటి వరకు 8 కోట్ల 46 లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారుశనివారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలు పై పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,పెద్దపల్లి జిల్లాలో 329 ధాన్యం కొనుగోలు ప్రతిపాదించి, 320 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, ఇప్పటివరకు 268 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రారంభమైందని అన్నారు. రామగుండం, మంథని మొదలగు ప్రాంతాలలో కోతలు ఆలస్యంగా జరుగుతాయని, అక్కడ మినహా ప్రతి చోట దాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు జిల్లాలో ఇప్పటి వరకు 12 వేల 829 మంది రైతుల నుంచి 189 కోట్ల 15 లక్షల రూపాయల విలువ గల 81 వేల 537.94 మెట్రిక్ టన్నుల (దొడ్డు రకం 31 వేల 701, సన్న రకం 49 వేల 836) కోనుగోలు చేసి ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేశామని, రైతులకు 80 శాతం మేర అనగా 151 కోట్ల 20 లక్షల రూపాయల ధాన్యం డబ్బులు వారి ఖాతాలలో జమ చేశామని తెలిపారు. సన్న రకం ధాన్యం క్వింటాలు ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ప్రకటించిందని, జిల్లాలో ఇప్పటి వరకు 4051 మంది రైతులకు 15 కోట్ల 34 లక్షల రూపాయలు బోనస్ ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసామని, ఇప్పటి వరకు 8 కోట్ల 46 లక్షల బోనస్ రైతులకు చెల్లించిందని అన్నారు.ప్రతి మండలానికి 2 ప్రత్యేక అధికారులను నియమించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షిస్తున్నామని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా ధాన్యం కొనుగోలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 33 రకాల సన్న రకం ధాన్యాన్ని వ్యవసాయ అధికారులు సర్టిఫై చేస్తున్నారని అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్యాడ్ క్లీనర్, తేమ యంత్రాలు, 334 హజ్ క్లీనర్, అవసరమైన గన్ని సంచులు అందుబాటులో పెట్టామని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగు నీరు విద్యుత్ సౌకర్యం కల్పించామని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాన్ టీచింగ్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని

## 29న హైదరాబాదులో సెక్రెటరీ కార్యాలయం ఎదుట ధర్నాను జయప్రదం చేయండి

ప్రజా గొంతుక నవంబర్ 23 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి



అన్నపురెడ్డిపల్లి,ములకలపల్లి మండలాలలోని కేజీబీవీ లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ తో ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీల ఆధ్వర్యంలో జనరల్ బాడీలు నిర్వహించడం జరిగింది.ఈ జనరల్ బాడి సమావేశంలో ఆ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి గోనెల రమేష్ మాట్లాడుతూ.కేజీబీవీ లలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బంది యొక్క సమస్యలు పరిష్కరించాలని,నాన్ టీచింగ్ వర్కర్స్ కు స్కేలు నిర్ణయించి వేతనాలు చెల్లించాలని,ఈ పీ ఎఫ్,ఈ ఎస్ ఐ వంటి చట్టపరమైన హక్కులు కల్పించాలని,కనీస వేతనాల చట్టం ప్రకారం 26 వేల రూపాయలు చెల్లించాలని,క్రింది స్థాయి పోస్టులను భర్తీ చేసి పని భారాన్ని తగ్గించాలని తదితర డిమాండ్లతో ఈనెల 29న హైదరాబాద్ లోని సెక్రటేరియట్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నా కార్యక్రమాన్ని,జిల్లాలోని కేజీబీవీ లో పనిచేస్తున్నటువంటి సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టి యు సి ఐ పాల్వంచ ఏరియా కమిటీ నాయకులు కుంజా భాస్కర్ మరియు ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ మండల స్థాయి నాయకురాళ్ళు జ్యోతి,కవిత,ఝాన్సీ,నర్సమ్మ,సులోచన,సుమలత,తదితరులు పాల్గొన్నారు.

# కొప్పోలు లో బిజెపిసంబరాలు

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు

మహారాష్ట్రలో ఎన్డీఏ కూటమి విజయ దుందుభి మోగించడం పట్ల గుర్రంపూడ్ మండలం కొప్పోలు గ్రామంలో బిజెపి కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు గ్రామంలో ర్యాలీ నిర్వహించి బాణాసంచా పేల్చారు ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు



# నేడు రావిర్యాల గ్రామం లో విద్యుత్ సరఫరా బంద్



ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 23 చిక్కిరి. శ్రీకాంత్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కేంద్రం లో నేడు అనగా 24వ తేది ఆదివారం ఉదయం 11గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు 33కెవి జెమ్స్ పార్క్ ఫీడర్ లో చెట్ల కొమ్మలు తొలగించబడును. కావున రావిర్యాల హార్డ్ వేర్ పార్క్ లో విద్యుతు అంతరాయం ఉంటుంది, కావున వినియోగ దారులు సహకరించగలరు ఏఈ చక్రపాణి మహేశ్వరం అని తెలియజేసారు

# రైతు సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి...

## రాష్ట్ర ఐటీ , పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు

- త్వరలో మిగిలిన రైతులకు రుణమాఫీ నిధుల జమ
- ప్రతి రైతుకు ప్రభుత్వం ద్వారా అందే సహాయాన్ని వివరిస్తూ గ్రామాలలో బోర్డులు ఏర్పాటు





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, సన్నాలకు బోనస్ ఎంత పడిందో ప్రజలకు తెలియజేయాలని రాష్ట్ర ఐటీ , పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు.

శుక్రవారం రాత్రి మంత్రి శ్రీధర్ బాబు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలు పై ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పెద్దపల్లి రైతుల జిల్లా అని , ఇక్కడ పరిస్థితులు చాలా సున్నితంగా ఉంటాయని, ఇక్కడ ఎటువంటి ఇబ్బందులు రావద్దని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో ప్రభుత్వం చేస్తున్న పని క్షేత్రస్థాయిలో రైతులను కనెక్ట్ అయ్యేలా చూడాలని మంత్రి ఆదేశించారు. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించడంతో రైతులకు అధికంగా లాభం చేకూరుతుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాల ద్వారా ప్రతి రైతు ఎంత లబ్ధి పొందుతున్నాడు వివరాలతో గ్రామాలలో బోర్డులను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, 2 లక్షల రుణమాఫీ, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ పథకాల లబ్ధి పొందుతున్న రైతులతో వీడియోలు చేసి ప్రచారం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సన్న రకం వడ్లకు బోనస్ పడుతుంది అనే అంశం రైతులకు తెలిసేలా చేయాలని, ప్రతి రోజు సన్న రకం వడ్ల బోనస్ ఎంత వస్తుందో ప్రచారం కల్పించాలని అన్నారు. మనం చేసే కష్టం క్షేత్రస్థాయిలో అందరికీ తెలియజేయాలని మంత్రి పేర్కొన్నారు.

రైస్ మిల్లర్లకు సంబంధం లేకుండా ట్రక్ షీట్ జనరేట్ అయ్యే విధంగా చూడాలని, రైతులకు ఎక్కడ కోతలు విధించడానికి వీలు లేదని మంత్రి తెలిపారు. రైతులను ఎట్టి పరిస్థితులలో దోపిడీకి గురి చేయడానికి ఆస్కారం ఇవ్వవద్దని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యంలో దాదాపు ఇప్పటివరకు 80 శాతం మేరకు దాన్యం నగదు చెల్లించడాన్ని మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు. జిల్లాలో 51 వేల 827 రైతులకు 372 కోట్ల 59 లక్షల రూపాయలు రుణమాఫీ పూర్తి చేశామని అన్నారు. ఫ్యామిలీ గ్రూపింగ్, రేషన్ కార్డ్ వంటి సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ రైతులకు కూడా త్వరలో రుణమాఫీ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ప్రస్తుత వానాకాలం 82 శాతం మేర సన్న రకం వడ్ల పంట వస్తుందని అన్నారు. రైతులకు సన్న రకం వడ్ల బోనస్ వల్ల అధికంగా లబ్ధి చేకూరుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో తేమ శాతం వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి 24 గంటల వ్యవధిలో రైస్ మిల్లులకు తరలించి ఓపిఎంఎస్ వెబ్ సైట్ లలో నమోదు చేస్తున్నామని , ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు త్వరితగతిన చెల్లింపులు జరిగేలా చూస్తున్నామని అన్నారు. యూనియన్ బ్యాంకు లో 3 వేల రైతులకు సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కాలేదని, ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి ,జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్ , జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర డీజీపీ డా.జితేందర్ చేతుల మీదుగా రామగుండము ట్రాఫిక్ ఎసిపి కు ప్రశంసాపత్రం...



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :రామగుండము ట్రాఫిక్ ఎసిపి జే.నరశింహులు లో పరకాల పోలీస్ స్టేషన్ లో సిఐ గా పని చేస్తున్నప్పుడు అక్రమంగా గంజాయి సాగు చేస్తున్న నిందితుడిపై కేసు నమోదు చేసి అట్టి కేసు దర్యాప్తు చేసి ఛార్జ్ షీట్ ఫైల్ చేయగా సాక్షుల విచారణ అనంతరం మేజిస్ట్రేట్ నిందితుడికి 10 సం,, ల కఠీన కారాగార జైలు శిక్ష మరియు పది వేల రూపాయల జరిమానా విదించడమైనది.ఛార్జ్ షీట్ ఫైల్ చేయుటలో మరియు నిందితుడికి శిక్ష పడేటట్లు ఉత్తమ ప్రతిమ కనబరిచిన రామగుండము ట్రాఫిక్ ఎసిపి జే.నరశింహులు ని తెలంగాణా రాష్ట్రా డీజీపీ డా,, జితేందర్ ఐపీస్ అభినందిస్తూ ప్రశంశ పత్రం అందజేయడం జరిగింది.

# మాదిరి ఎన్నికలపై అవగాహన సదస్సు



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండలం కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రజాస్వామ్యం కల్పించిన ఓటు హక్కు పై పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. బాలచందర్ మాదిరి ఎన్నికలపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు నేటి సమాజంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై అవగాహన కలిగి ఉండాలనె ఉద్దేశంతో మాదిరి ఎన్నికలు నిర్వహించామని అన్నారు.పదవ తరగతి విద్యార్థులను ఐదుగురిని నాయకులుగా ఎన్నుకొని ఎన్నికల గుర్తులు కేటాయించి ఎన్నికలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే ఎన్నికలలో ప్రజలు మద్యానికి, డబ్బుకు లొంగకుండా ఏ వ్యక్తి సమర్థుడో తెలుసుకొని ఆ వ్యక్తికి తమ ఓటు వేసి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా విద్యార్థులు కూడా రాబోయే రోజులలో వచ్చే ఎన్నికలలో ఎలాంటి వ్యక్తికి ఓటు వేయాలో నిర్ణయించుకొని ఆ వ్యక్తికి ఓటు వేసి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేసుకోవాలని పేర్కొన్నారు.ముఖ్యంగా గ్రామాల్లో అభివృద్ధి చెందాలి అంటే చదువుకున్న వ్యక్తిని నైపుణ్యం కలిగిన వ్యక్తిని ఎన్నుకోని గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గోపాల్,రాజు, చందర్,బాల్ రాజు,హరిప్రసాద్, పాండు, బాలమణి,ఘంటసాల పెంటయ్య,పురుషోత్తం,బాల్య, రాజా,రాము,విద్యార్థులు,హాస్టల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సమాచార హక్కు చట్టం పైన సామాన్య ప్రజలకు అవగాహన కల్పించడం కోసం కృషి చేస్తా :

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షుడు చంటి ముదిరాజ్



ప్రజా గొంతుక న్యూస్ వరంగల్ జిల్లా ప్రతినిధి: సమాచార హక్కు చట్టం పైన సామాన్య ప్రజలకు అవగాహన కల్పించడం కోసం తాము కృషి చేస్తానని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షుడు చంటి ముదిరాజ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో సమాచార హక్కు చట్టం యొక్క ఉపయోగాలు ఏ విధంగా చట్టాలు ఉపయోగించుకోవాలి అనే విషయాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు సామాన్య భయభ్రాంతులకు గురికాకుండా అధికారుల నుండి మనం దరఖాస్తు ఇచ్చి తగిన సమాచారం పొందవచ్చు అని అన్నారు సమాచారం తగిన సమయంలో ఇవ్వాలని లేనిచో అప్పిలేటు అధికారికి ఇవ్వాలని మాకు అడిగిన సమాచారం ఇచ్చి అధికారులపై చర్యలు తీసుకోవాలని చంటి ముదిరాజ్ అన్నారు.

# ఎం ఆర్ ఓ తిరుపతయ్య కస్తూరిబా పాఠశాలను ఆకస్మిక తనిఖీ

ప్రజా గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ నవంబర్ 23



మహమ్మదాబాద్ మండల కేంద్రానికి సమీపంలో ఉన్న కస్తూరిబా పాఠశాలలో శనివారం మండల తాహాసిల్దార్ తిరుపతయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన పోషక ఆహారాన్ని అందించాలని చెప్పారు. కిచెన్ స్టోర్ లోని ఆహార పదార్థాలను సామాగ్రిని వండిన ఆహారాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని పాఠశాల ఎస్ఓ లక్ష్మీబాయికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నరేందర్ రెడ్డి, ఎంఈఓ రాజు నాయక్ పాఠశాల ఎస్ఓ లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

# జింకల కృష్ణ ముదిరాజ్ కు ఘన సన్మానం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా జింకల కృష్ణ ముదిరాజ్ ని సన్మానించిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ ముదిరాజ్ .ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్క్లబ్ లో జరిగిన మత్స్యకారుల సమావేశం లో మలిదశ తెలంగాణా ఉద్యమ నాయకులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా తెలంగాణా ఉద్యమకారుల ఫోరమ్ ప్రధానకార్యవర్గ సభ్యులు, ముదిరాజ్ రాష్ట్ర కమిటీ సభ్యులు, బీజేపీ మునుగోడు నియోజకవర్గం నాయకులు జింకల కృష్ణ ముదిరాజ్ ఆయన సతీమణి జింకల శైలజ ముదిరాజ్ తో కలిసి పాల్గొన్నారు.. ఈ సందర్భంలో జరిగిన మత్స్యకారుల సమావేశం లో జింకల కృష్ణ ముదిరాజ్ ను మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు, ఆర్థికశాఖా మాజీ మంత్రి ఈటల రాజేందర్ గారు శాలువా తో సన్మానం చేశారు. ఈ సమావేశం లో పాల్గొన్న రాష్ట్ర ముదిరాజ్ నాయకులను, ముదిరాజ్ మత్స్యకారులతో జింకల కృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ నేను 2006 వ సం: నుండి 2021వ సం: వరకు 15సం:రాలు ఉమ్మడి నల్లగొండ జిల్లా,ఆ తరువాత ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా లోని దండు మల్కాపూర్ మత్స్యపారిశ్రామిక సహకార సంగం అధ్యక్షులు గా ఉండి ఉమ్మడి రాష్ట్ర%శీ%లో ఉన్నప్పుడు మత్స్యకార సంఘాలు, సభ్యుల సమస్య లు, అలాగే ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రములలోని సమస్యలు నేను అనుభవపూర్వకముగ చెబుతున్న అని అన్నారు.. రాష్ట్రంలో దాదాపుగా 90% శాతం చెరువులు, కుంటలు వర్షాలు సమృద్ధిగా కురుస్తేనే నిండుతాయని లేకపోతే ఎండుతాయని వర్షాలు పడకపోతే చెరువులు, కుంటలు ఎండిపోతే వాటిపైన ఆధారపడి జీవించే మత్స్యకార కుటుంబాలు పనులు లేక చాలా చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న మత్స్యకారులందరికి ప్రపంచ మత్స్యకార దినోత్సశుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఐదు, ఆరు సంవత్సరాలనుండి ప్రతి సంవత్సరం 100 కోట్ల రూపాయల విలువచేసే నాసిరకం చేపపిల్లలు మత్స్యకారులకు ఉచితంగా ఇవ్వడం జరిగిందని, ఆ చేప పిల్లలు పెరుగక మా ముదిరాజ్ మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయారు అని చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ పథకాన్నీ కూడా కుదించి 50%శాతం కోత పెట్టి రాష్ట్రంలోని చెరువులకు, కుంటలకు అవే నాసిరకం చేప పిల్లలు సప్లై చెయ్యడం చాలఅన్యాయంమన్నారు.దళారీ వ్యవస్థ ధ్వారా కాకుండా మత్స్య సోసైటీలకు నేరుగా నగదు బదిలీ చేయాలనీ లేదా రాష్ట్రంలోని మత్స్యకార కుటుంబాలకు చెందిన యువత తో చేప పిల్లలు పెంపకం కేంద్రాలు ప్రారంభించి వాటి ద్వారా రాష్ట్ర%శీ%లోని చేపల చెరువులకు, కుంటలకు నాణ్యమైన చేప పిల్లలు సప్లై చెయ్యాలి అని అన్నారు. అలాగే 18సం : నిండిన మత్స్యకార కుటుంబంలోని ప్రతి ఒక్కరికి ఎలాంటి స్కిల్ టెస్ట్ లేకుండా చెరువుల సోసైటీ లలో సభ్యత్వం కల్పించాలని డిమాండ్ చేస్తూ 50సం:: నిండిన మత్స్యకారులకు %=ం. 5000/=% రూపాయలు పెన్షన్ ఇవ్వాలి అన్నారు.. రాష్ట్రంలో 14% జనాభా కలిగి ఉన్న ముదిరాజ్ లకు, రాష్ట్ర%శీ%లో ఉన్నటువంటి 6000 మత్స్య పారిశ్రమిక సహకార సంగం సోసైటీలలో 4500 సొసైటీలు మా ముదిరాజ్ లు అధ్యక్షులుగా ఉన్నారు , 5,00,000 ఐదు లక్షల మంది ముదిరాజ్ సభ్యులు ఉన్నారు, ఐనా కూడా కేవలం 1000 సోసైటీలు ఉన్న బెస్త వాళ్ళకు ఫిషరీస్ కోర్పొరేషన్ చైర్మన్ చేసి మా ముదిరాజ్ లకు అన్యాయం చేశారు.. మా ముదిరాజ్ లకు ప్రభుత్వం ఎమ్ ఎల్ సి నామినేట్ డ్ పోస్ట్ లలో అవకాశాలు ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వంన్నీ ఆయన డిమాండ్ చేశారు.

### కరీంనగర్ నుండి వేములవాడ వరకు

## ఉద్యమకారుల మహా పాదయాత్ర..



### కాంగ్రెస్ ప్రభుత్వం పైన తెలంగాణ ఉద్యమకారుల ఆశలు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం దగ్గర విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ మరియు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ నెల 27న జరిగై తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప మహా పాదయాత్రను విజయవంతం చేయాలని , తెలంగాణ ఉద్యమకారులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ కరీంనగర్ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారుఅనంతరం వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి మొక్కులు సమర్పించడం జరుగుతుందని తెలిపారుతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , జిల్లా మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు , పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు , రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ నేతృతంలో ఉద్యమకారుల సంక్షేమాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు ఉద్యమ నాయకుడు రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఇటీవలే ముఖ్యమంత్రి కి లేఖ రాసారని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న పొన్నం ప్రభాకర్ కి ఉద్యమకారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు కావున ఈ యొక్క పాదయాత్రలో ప్రతి తెలంగాణ తొలి మాలి దశ ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దబ్బెడ చంద్రకళ , పోతు జోతి రెడ్డి , పిడుగు కృష్ణ , తదూరి శ్రీమాన్ , కందుల సదాశివ , బింగి రాజు , లలిత ఠాగూర్ , కర్నాటి సీతక్క , అక్క పాక లక్ష్మి , కళావతి , హరిత , బూర్ల ధనంజయ్ , మారం మల్లేశం , మద్దెల సంజీవ్ , మూల మల్లేశం , గట్టు సమ్మయ్య , పెంచల మల్లయ్య , భాస్కర్ , శ్రీనివాస్ , తిరుపతి , వీరేశం , రౌతు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# నేనున్నాను....ఆధైర్య పడవద్దు..

## బాధిత కుటుంబాలకు కొమ్మూరి ప్రతాపరెడ్డి పరామర్శ

### ఆర్థిక సహాయం అందించిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ,కట్కూర్ గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం మృతి చెందిన వారి కుటుంబా సభ్యులను,వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న కార్యకర్తల కుటుంబాలను జనగామ డిసిసి అధ్యక్షులు ,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి , చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్న పరామర్శించి మేమున్నామని మనో ధైర్యాన్ని నింపి, 5 కుటుంబ సభ్యుల ఒక్కొక్క కుటుంబానికి మార్కెట్ చైర్మన్ శ్వేతా వెంకన్న ఐదు వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కొమ్మురి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, ఆపదలో ఉన్న కార్యకర్తలను ప్రజలను ఆదుకుంటామని, చిన్నారుల చదువులకు ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన శ్వేతా వెంకన్నను అభినందిస్తూ , రానున్న రోజుల్లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపట్టాలని ,పేదలకు అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, కట్కూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పుట్ట నరసింహులు , గుర్రపు బాలరాజు, ఎద్దు హరీష్ ,జ్యోతిభాస్కర్, నీల రమేష్,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు పథకాలు అమలు చేయాలి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం

ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధినేత డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు ఈ రాష్ట్రం లోని పేద మధ్యతరగతి వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీ ఈ బి సి ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు విద్య, వైద్యం, ఉపాధి,భూమి,ఇల్లు ఈ 5 పథకాలు అమలు పరిష్కారం కోసం డిమాండు చేస్తూ జనగామ జిల్లా బచ్చన్నపేట మండల్ కేంద్రంలో తహసిల్దారు కి విజ్ఞాపన పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో" ధర్మ సమాజ్ పార్టీ" జనగామ జిల్లా కోశాధికారి మరియు బచ్చన్నపేట మండల్ అధ్యక్షులు కిష్టయ్య , జిల్లా నాయకులు, నర్మేట్ మండల్ బాధ్యులు రవి , నవీన్ ,బచ్చన్నపేట మండల నాయకులు రవి , కమిటీ సభ్యులు ప్రశాంత్, పాల్గొన్నారు.